



## ఖమ్మం వర్తక సంఘం ఎన్నికల హోరాహోరీ

- మూడు ప్యానెల్ల పోటీ

2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 31, అక్టోబర్ 2025 16 పేజీలు





# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో.. అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కొత్తగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా తుఫాను ప్రభావం ఉన్న జిల్లాల్లో ప్రభుత్వం పూర్తిస్థాయి అప్రమత్తతతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, అన్ని విభాగాలు సమన్వయంతో అత్యవసర చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి పరిస్థితులను సమీక్షించారు. భద్రతా, సహాయక చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇవాళ్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నాను. రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి,

2వ పేజీలో...



2వ పేజీలో...

# శాంతించిన.. మొంథా తుఫాన్


- 26 అడుగుల నుంచి తగ్గుముఖం పట్టిన మున్నేరు వరద
- ప్రవాహానికి కొట్టుకు వస్తున్న విష సర్పాలు
- మున్నేరు పరివాహక ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు
- పునరావాస కేంద్రాల నుంచి ఇంటి దారి పట్టిన మున్నేరు బాధితులు
- క్షేత్ర స్థాయిలో అధికార యంత్రం గాని అప్రమత్తం చేసిన కలెక్టర్
- సాధారణ స్థితికి వచ్చిన రవాణా వ్యవస్థ
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి తుమ్మల

## తుఫాన్ దాటికి రైతులకు అపార నష్టం

**ఖమ్మం అక్టోబర్ 30, ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ శాంతించింది. రెండు రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో రైతులకు అపార నష్టాన్ని కలిగించాయి. చేతికి వచ్చిన పంట వర్షార్పణం అయింది. ప్రధానంగా వరి పంట కోత కోసి వరికల్లాలలో ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో వరి కోసి ఎండకు ఆరబెట్టే క్రమంలో ఆకస్మతుల

## తుఫాను ప్రభావంతో ప్రాణ ఆస్తి నష్టం లేకుండా చేశాం

- అత్యవసర పునరావస చర్యలకు జిల్లా కలెక్టర్లకు నిధులు
- వేగంగా స్పందించిన విద్యుత్ శాఖ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



2వ పేజీలో...

**మధిర అక్టోబర్ 30 ప్రభాతవార్త** రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల వలన ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు సమన్వయంతో నిలువరించగలిగారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఊహించని రీతిలో కురిసిన వర్షాలపై గురువారం

## ఇచ్చట ప్రభుత్వ స్థలాలు అమ్మబడును

**ఆళ్లపల్లి, ప్రభాతవార్త** ఇచట ప్రభుత్వ స్థలాలు అమ్మబడును ప్రభుత్వం మాది మేం ఏమి చెప్తే అది



2వ పేజీలో...

- ప్రభుత్వ స్థలాలలో ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు
- ఏజెన్సీ చట్టాలకు తూట్లు
- అక్రమ కట్టడాలలో వ్యాపారులకు సహకరిస్తున్న వ్యవసాయ, విద్యుత్, పంచాయతీ శాఖ అధికారులు
- విద్యుత్ మీటర్లు నీల్..... విద్యుత్ సరఫరా ఫుల్
- లక్షల్లో దర్జాగా ప్రభుత్వ స్థలాలు అమ్మకం
- అధికారం మా చేతిలో ఉంది
- అక్రమ కట్టడాలకు తెరలేపిన అధికార పార్టీ నాయకులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

## శాంతించిన మొంథా తుఫాన్

### (మొదటి పేజీ తరువాయి..)

వచ్చిన వర్షానికి తడిసిపోయాయి. చేతికి వచ్చిన పత్తి వర్షానికి తడిసిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. జిల్లాలోని అనేక మండలాలలో మొక్కజొన్న నేలకు ఒరిగింది. కూరగాయలు ఇతర ఉద్యానవన వంటలకు అపార నష్టాన్ని మిగిల్చింది. వాగులు వంకలకు వరద నీరు తగ్గుముఖం పట్టాయి. గురువారం తుఫాన్ ప్రభావం తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

రవాణా వ్యవస్థ సాధారణ స్థితికి చేరుకుంది. వాహనాలు యధావిధిగా నడుస్తున్నాయి. రైళ్ల రాకపోకలు సాధారణ పరిస్థితులకు చేరుకు న్నాయి. రైళ్ల పట్టాలపై చేరిన వరద నీటిని తొలగించి యుద్ధ ప్రాతిపదికన సిబ్బంది చర్యలు చేపట్టారు. దీంతో పలు రైలు యధావిధిగా నడుస్తున్నాయి.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మొంథా తుఫాన్ సహాయక చర్యలలో స్వయంగా పాల్గొన్నారు. 300 ఆపద మిత్రలను రంగంలోకి దింపారు.విపత్కర సమయంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలలో చురుగ్గా పాల్గొనేందుకు ప్రతి మండలానికి కొంత మంది ఆపద మిత్రలను ఎంపిక చేసి వారికి అవసరమైన శిక్షణ గతంలోనే అందించి వారందరిని సహాయక చర్యల్లో పాల్గొనేలా చేశారు. ఖమ్మం లోని మున్నేరు పరివాహక ప్రాంతంలో గల లోతట్టు ప్రాంతాలైన సారధి నగర్, బొక్కల గడ్డ, అగ్రహారం కాలనీ, వెంకటేశ్వర నగర్, పద్మావతి కాలనీలలో ఆపదమిత్రలు బుధ, గురువారాల్లో మున్నేరు లోతట్టు ప్రాంతాల ప్రజలను చైతన్య పరుస్తూ పునరావాస కేంద్రాలకు తరలించుటలో పూర్తిగా సహాయ సహకారాలు అందించారు.ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ, జిల్లా అధికారులతో సహాయక చర్యలలో చాలా చురుగ్గా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఆర్డిఓ నరసింహారావు, తాసిల్దార్ సైదయ్య, నగరపాలక కమిషనర్, ఇతర పోలీస్ అధికారులు పలు శాఖలకు చెందిన అధికార సిబ్బంది మున్నేరు పరివాహక ప్రాంతాల్లో ముమ్మర సహాయక చర్యలు చేపట్టారు.



**దొంగల భయం ఒకవైపు.. విష సర్పాలు మరోవైపు :** ఎగువన కురిసిన భారీ వర్షాలకు వరద నీరు మున్నేరుకు పోటెత్తితుంది.వరదనీటికి విష సర్పాలు ఇండ్లలోకి వస్తున్నాయి. పునరావాస కేంద్రాలకు బాధితులను తరలిస్తున్న క్రమంలో తమ ఇంట్లో ఏ దొంగలు పడతారో అనే భయం ఒకవైపు ఉండగా మరోవైపు వరద నీటికి విష సర్పాలు పెద్ద ఎత్తున ఇళ్లల్లోకి వస్తూ ఉండటం బాధితులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. పునరావాస కేంద్రం నుంచి ఇంటికి వచ్చి చూడగా విష సర్పాలు కనిపిస్తూ ఉండటంతో తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

**సిమెంట్ కాంక్రీట్ వాల్ నిర్మాణ పనుల్లో విఫలం :** గత ఏడాది మున్నేరుకు తీవ్రస్థాయి వరదలు రావడంతో ప్రజలు తీవ్ర ఆస్తి నష్టాన్ని కోల్పోయారు. ఉదయం పూట వరద నీరు ఇళ్లల్లోకి రావడంతో ప్రజలు తమ ప్రాణాలు దక్కించుకొని బయటపడ్డారు. బాధితులకు అండగా ఉంటామని చుట్టూ ఇరువైపులా సిమెంట్ కాంక్రీట్ వాల్ నిర్మాణ పనులు 900 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పిన మంత్రులు ఈ పనుల పురోగతి పై సకాలంలో పనులు పూర్తి చేయించలేకపోవటం ప్రజల్లో ఆవేదన వ్యక్తం అవుతుంది. ఏ రాత్రో ఎప్పుడు వరదలు వచ్చి తమ ఇండ్లలో నీళ్లు చేరి తమ ప్రాణాలు పోయేవరకు పట్టించుకోరా అంటూ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరం గడచిన కూడా ఇంతవరకు బాధ్యతలకు న్యాయం చేయకపోగా వారికి పరిహారం సకాలంలో చెల్లించడంలోనూ కాంక్రీట్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయటం లోను విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు.

**విద్యుత్ మోటార్ల వద్ద రైతులు జాగ్రత్త :** గత రెండు రోజులగా జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు బావుల వద్ద విద్యుత్ మోటర్లు తడిసిపోయాయి. పంట పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లే సందర్భంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నెల పూర్తిగా తడిసిపోయి ఉండటం, మోటర్లు వైర్లు ఇప్పటికే తడిసి ఉండటం వంటి కారణాలతో విద్యుత్ మోటార్ల పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అయ్యే అవకాశాలు ఉంటాయి. రైతులు తొందరపడి విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ప్రస్తుత సీజన్లో రైతులుపొలం వద్ద కు వెళ్లి వచ్చే సందర్భంలో విష సర్పాలు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉంటాయి రైతులు వాటి పట్ల ముందస్తు జాగ్రత్తలు పాటించడం మంచిది.

**తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి తుమ్మల :** తుఫాన్ కారణంగా పేద ప్రజలు కోల్పోయిన ఇండ్లు, పశువులు, పంట, ఇతర నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన కాల్వ ఒడ్డు బ్రిడ్జ్, నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో మంత్రి గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. వాతావరణ శాఖ మొంథా తుఫాన్ పై సమాచారం అందించిన వెంటనే జిల్లా కలెక్టర్, యంత్రాంగంను అప్రమత్తం చేసి ముందస్తు చర్యలో భాగంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు తరలించడం జరిగిందని అన్నారు. రిలీఫ్ క్యాంపులో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన భోజన సౌకర్యాలు కల్పించామని అన్నారు. రాత్రి నిద్ర పోకుండా ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదను ప్రతి అరగంటకు ఒకసారి మానిటర్ చేస్తూ జిల్లా యంత్రాంగం పని చేసిందని మంత్రి ప్రశంసించారు. మున్నేరు నది 26 అడుగుల ఎత్తులో ప్రవహించిందని, నెమ్మదిగా నీటి ప్రవాహం తగ్గుతుందని మంత్రి అన్నారు. మున్నేరు నది పరివాహక ప్రాంతంలో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడిన కలెక్టర్, పోలీసులకు, మున్సిపల్ కమీషనర్, ఇతర యంత్రాంగానికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట నష్టం అంచనాలను తయారు చేయాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి తెలిపారు.

## ఇచ్చట ప్రభుత్వ స్థలాలు అమ్మబడును

### (మొదటి పేజీ తరువాయి..)

మండల కేంద్రంలో 1/70 ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి ప్రధాన రహదారిపై 484 గల సర్వేనెంబర్ ఆర్ .సి .ఎం చర్చి ఎదురుగా ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమి పై అధికార పార్టీ పినపాక నియోజకవర్గం ప్రజా ప్రతినిధుల అండదండలతో అనుచరులకు ప్రభుత్వ భూముల పై కన్నుపడటంతో ఓ ప్రబుద్ధుడుతో రెండు ఎకరాల భూమిని ఆక్రమించి యదేచ్ఛగా గుంట ఏడు లక్షల రూపాయల చొప్పున అమ్మేస్తూ అక్రమ కట్టడాలకు సైతం దగ్గర ఉండి కట్టడాలను కట్టిస్తున్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ భూములు అన్యక్రాంతమైపోతున్న ప్రభుత్వ భూములు దండుకొని లక్షల రూపాయలలో అమ్మి సొమ్ము చేసుకుంటున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరును చూస్తే తేటతెల్లమవుతుంది .ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మించిన కట్టడాలకు అధికారులు సహకరించనదే ఇంత నడుస్తుందా అధికారులకు ముడుపులు ముట్టకుండానే ఇంత తతంగం జరుగుతుందా , అధికారుల సహకారంతో అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయి అని ప్రజలుచర్చించుకుంటున్నారు ఓ ప్రబుద్ధుడు అమ్ముకున్న ప్రభుత్వ స్థలంలో ప్రైవేట్ వ్యవసాయ ఎరువుల గోదాం నెలల వ్యవధిలోనే నిర్మించారు. నిర్మించిన గోదాం గ్రామపంచాయతీ నుండి ఇంటి పన్ను వ్యవసాయ శాఖ నుండి అనుమతులు విద్యుత్ శాఖ నుండి విద్యుత్ మీటరు ఇచ్చారు. ఇది ప్రభుత్వ స్థలం ఈ ప్రభుత్వ స్థలంలో ఒక వ్యవసాయ ఎరువుల గోదాం ఏర్పాటు చేయడానికి అనుమతులు ఇవ్వడానికి ఇలాంటి షరతులు లేకుండా ఎలా ఇచ్చారు అని ఇందులో అధికారులకు ముడుపులు ముట్టుంటేనే ఇంత తతంగం జరిగింది అనడంలో అభ్యంతరం లేదు. అధికార పార్టీ అనుచరులు అక్రమంగా కట్టే కట్టడాలకు మండల అధికారులు అడ్డు వస్తే రాజకీయ ఒత్తిడితో ప్రభుత్వ అధికారులను ఒత్తిడి చేస్తున్నారు అని చెప్పడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు ఎందుకంటే ఆరు నెలలలో ఆరుగురు తహసిల్దార్లు మారారంటే ఎలాంటి ఒత్తిడి ఉంది అనేది తేట తెల్లమవుతుంది. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో , మండలాలలో ఎన్ని ఎకరాల భూమి ఉందని సర్వే చేసి ప్రభుత్వాలు లెక్క చెప్పమంటే జిల్లా అధికారులకు మండలాధికారులు ఏదో నామ మాత్రంగా రాసి నివేదిక సమర్పించి చేతులు దులుపుకున్నారే తప్ప మరి ఏం లేదుసరే ఇది ఎక్కడో జరుగుతుంది అనుకుంటే ఏమో అనుకోవచ్చు మన ఆళ్లపల్లి మండల ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉన్న 484 ప్రభుత్వ స్థలంలో జరుగుతున్న తతంగమే ఇదంతా ప్రధాన రహదారి పక్కనే రోజు నిత్యం అధికారులు వచ్చి పోతుంటారు కళ్లకు కట్టినట్లు కనపడుతుంది కనీసం నిరుపేదలకు పేదోళ్ళు భూమిలేని ఇండ్లు లేనటువంటి వారు గూడు కోసం ప్రభుత్వ భూములలో గుడిసెలు వేస్తే అధికారులు నానా హంగామా చేసి వాటికి నోటీసులు ఇచ్చి తొలగించి కేసులు జైలుకు పంపుతారు.ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించాల్సిన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు దర్జాగా భూములు లక్షల్లో అమ్ముకుంటున్నారు. కానీ ఎకరాల్లో కబ్జాదారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్లాట్లుగా విభజించి గుంట 7 లక్షల రూపాయలకు కయ విక్రయాలు జరుగుతుంటే యదేచ్ఛగా అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారే తప్ప ఏమి చలనం లేదు . అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని స్థానిక తహసిల్దార్ కి ఆదివాసి ప్రజాప్రతినిధులు ఎన్నోసార్లు వినత పత్రాలు ఇచ్చిన పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన చెందుతున్నారు. ఒకవేళ అక్రమ కట్టడాలకు నిర్మించకుండా ప్రభుత్వ అధికారులు అడ్డం వస్తే అధికార పార్టీ నేతల అనుచరులు సదరు రెవిన్యూ అధికారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని అధికారులు కూడా భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రభుత్వ భూమిలో ప్రవేట్ ఎరువుల గోదాం నిర్మించిన నేటి వరకు రెవెన్యూ అధికారులు నోటీసులు కూడా ఇవ్వకుండా మిన్నుండిపోయారు.ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నారని విద్యుత్ మీటర్ లేకపోయినా విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయని విద్యుత్ అధికారులు ఇవేమి పట్టినట్లుగా చూసుకుంటూ పోతున్నారని స్థానికులు వాపోతున్నారు ఆర్.సి.యం చర్చి ఎదురుగా ఉన్నటువంటి రెండు ఎకరాల భూమిలో నిర్మించిన టువంటి అక్రమ కట్టడాలను అధికారులు పరిశీలించి కట్టినటువంటి అక్రమ కట్టడాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని నిర్మించినటువంటి అక్రమ కట్టడాలను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని స్థానికులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.పంచాయతీ కార్యదర్శి వల్లాలు శిరీషను ప్రభుత్వ భూమిలో ఇంటి పన్ను ఎలా ఇచ్చారు అని వివరణ కోరగా విద్యుత్ మీటరు కోసం ఇచ్చామని ప్రభుత్వ భూమి అని తేలితే ఇంటి పన్ను రద్దు చేస్తామని తెలిపారు .ప్రభుత్వ భూమిలో ఎరువులు విత్తనాల గోదాంకు అనుమతులు ఎలా ఇచ్చారని వ్యవసాయ శాఖ అధికారిని వివరణ కోరగా గ్రామ పంచాయతీ ఇంటి పన్నును ఆదారం చేసుకోని అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ భూములు కబ్జా అవ్వడంలో మండల స్థాయిలో గ్రామ పంచాయతీ , విద్యుత్ , వ్యవసాయ శాఖలు ఎంత నిరక్ష్యం వహిస్తుండడం వలన మరిన్ని అక్రమ కట్టడాలకు ఊతం ఇస్తున్నాయి.

## తుఫాను ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి

### (మొదటి పేజీ తరువాయి..)

పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిస్తాను," అని ముఖ్యమంత్రి తెలిపారు. తుఫాను ప్రభావిత జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు అండగా నిలవాలని, ప్రతి స్థాయిలో అధికారులు ప్రజలతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆయన ఆదేశించారు. "ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎవరి ప్రాణ నష్టం జరగకూడదు, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అధికారులు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలి," అని సీఎం అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రమాదకర ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్‌లు ఏర్పాటు చేయాలని, వాగులు, వంకల వద్ద ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అవసరమైనచోట హైడ్రా సేవలను వినియోగిం చుకోవాలని, అత్యవసర వైద్య సేవలను తక్షణం అందుబాటులో ఉంచాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలించడమే కాక, డ్రోన్ల ద్వారా తాగునీరు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. వరంగల్‌లో వరద బాధితులకు సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను తక్షణం అక్కడికి తరలించాలని, హైడ్రా సిబ్బంది మరియు సహాయక సామాగ్రిని వినియోగించి ప్రజలకు తక్షణ సాయం అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి పాల్గొన్నారు.

## ఖమ్మం వర్తక సంఘం ఎన్నికల హోరాహోరీ

- మూడు ప్యానెల్‌ల పోటీ

నామినేషన్ల హడావుడి ముగింపు

మేళ్లచెరువు ప్యానెల్ సమగ్ర బరిలో

ఎగుమతి శాఖ ఓటర్లు కింగ్ మేకర్లు

పోలింగ్ నవంబర్ 16

**ఖమ్మం గాంధీ చౌక్ అక్టోబర్ 30 (ప్రభాతవార్త)**

ప్రతిష్టాత్మకమైన ఖమ్మం వర్తక సంఘం (చాంబర్ ఆఫ్ కామర్స్) ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ నిన్నటితో ముగిసింది. మొత్తం 76 పదవులకు గాను 118 నామినేషన్లు దాఖలయ్యాయి.చివరి రోజున మేళ్లచెరువు ప్యానెల్ తరఫున అధ్యక్షుడిగా మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా బత్తిన నరసింహారావు (తీవి), ప్రధాన కార్యదర్శిగా జి.వై. నరేష్, సహాయ కార్యదర్శిగా ముత్యం ఉప్పల్‌రావు, తల్లాడ రమేష్, సెంట్రల్ ఈసీ నెంబర్‌గా వెడల శ్రీనివాసరావు, రాయ పూడి రవికుమార్ నామినేషన్ దాఖలు చేశారు.ఇక మరొక ప్యానెల్ తరపు న కురివెళ్ల ప్రవీణ్, గుడవర్తి శ్రీను బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా కోదు మూరి మధుసూదన్ రావు కూడా తన అనుచరులతో వచ్చి నామినేషన్ వేశారు. ఎన్నికల అధికారిగా పి.బి. శ్రీరాములు విధులు నిర్వరిస్తున్నారు.మొత్తం 1305 మంది సభ్యులలో ఎగుమతి శాఖకు చెందిన 538 ఓటర్లు ఉన్నందున వీరి ఓట్లు ఎవరి వైపు మొగ్గుతాయన్నదే గెలుపు ఓటములను నిర్ణయించనుంది. పోలింగ్ నవంబర్ 16న జరగనుంది.

## తుఫాను ప్రభావంతో ప్రాణ ఆస్తి నష్టం లేకుండా చేశాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ,రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు, తుఫాను ప్రభావం నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు అధికార యంత్రాంగం వేగంగా స్పందించిందని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం వలన ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా చూడగలిగామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విపత్తుల నిర్వహణ తోపాటు అత్యవసర పునరావసర చర్యలకు సంబంధించి కలెక్టర్లకు ప్రత్యేక నిధులను విడుదల చేయడం జరిగిందని అన్నారు. అలాగే తీవ్ర వర్ష ప్రభావాలతో నష్టపోయిన పంటలను అంచనా వేసే చర్యలను తక్షణమే చేపట్టాలని, రాష్ట్రంలో వర్షాల తాకిడికి దెబ్బతిన్న రహదారులను పూర్తిస్థాయిలో మరమ్మత్తుల నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు ఎస్ డి ఆర్ ఎఫ్, ప్రత్యేక నిధులు వినియోగించి పునరావాస చర్యలు చేపట్టాలని సూచించాం. నిధుల కొరత లేదు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలనీ ఆదేశించారు. మధిర నియోజకవర్గంపై ఆరా మధిర నియోజకవర్గంలో తుఫాను ప్రభావంతో జరిగిన నష్టం పై జిల్లా కలెక్టర్ తో ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అడిగి తెలుసుకున్నారు. మధిర పట్టణంలోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.

# గంజాయి విక్రయించే ఇద్దరు వ్యక్తుల అరెస్టు...

సత్తుపల్లి అక్టోబర్ 30 ప్రభాతవా

చెడు వ్యసనాలకి అలవాటు పడి గంజాయి పీల్చుతూ అమ్ముతూ పోలీసులు వాహన తనిఖీల్లో ఇద్దరూ వ్యక్తులు పట్టుబడ్డారు. సత్తుపల్లి ఎస్ఐ వీరప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం సతీష్ కుమార్17 వయస్సు గల మైనర్ బాలుడు చెడు స్నేహాలకు అలవాటుపడి సుమారు (4) సంవత్సరముల నుండి తాగుడుకు, గంజాయి పీల్చటానికి అలవాటు పడి గతములో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి ని చిన్న ప్యాకెట్లలో కొనుక్కొని గంజాయి ని పీల్చుతూ ఉన్నాడు. ఆంధ్రఒరిస్సా బోర్డర్ లోగంజాయి అమ్ముతారని తెలుసుకొని ఈనెల 25న రాత్రి సత్తుపల్లి నుండి బయలుదేరి ఆంధ్రఒరిస్సా బోర్డర్ లో ఆవులపాక వెళ్ళి అక్కడ గంజాయి అమ్మే భగవాన్ అనే వ్యక్తి వద్ద అరకిలో గంజాయి ని కొనుక్కొని వచ్చి ఇద్దరూ తీసుకొని పీల్చుతూ గురువారం రోజు కూడా మెట్ట ఆంజనేయ స్వామి గుడి దగ్గరలో వున్న వైకుంట ధామం వద్దకు వెళ్ళి గంజాయిని పీల్చి, మరలా గంజాయి కొనుక్కొని రావటానికి డబ్బులకొరకు మిగిలిన గంజాయి ఎవరికైనా అమ్ముదామని ఇద్దరూ కలిసి వారివద్ద మిగిలిన గంజాయి ని తీసుకొని మోటార్ సైకిల్ టాంక్ కవర్ లో పెట్టుకొని వెళుతుండగా పోలీసు వారు వాహానాలు తనిఖీ చేయుచుండగా వారిచూసి పట్టుకుంటారనే భయముతో పారిపోబోతుండగావారిని పట్టుకొని వారి వద్ద వున్న 100 గ్రాముల గంజాయి ని , ఒక మోటార్ సైకిల్ ను స్వాధీన పరుసుకున్నట్ల ఎస్సై తెలిపారు. పై వారిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి వారిని సత్తుపల్లి కోర్టు నందు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి నిరోధక చట్టం లో భాగంగా ఎవరైనా వ్యక్తులు గంజాయి కొన్నా కానీ అమ్మినా కాని పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ వీరప్రసాద్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు



## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 30



మండలంలోని మిట్టగూడెం గ్రామానికి చెందిన అక్కినపల్లి కిషోర్ అనే ప్రైవేటు ఉద్యోగి ఈ నెల 26 వ తేదీన మధ్యాహ్నా సమయంలో తన ఇంటి వద్ద నుంచి స్కూటర్ పై మణుగూరు వెళ్లి తిరిగి రాలేదు.ఈ విషయంపై కుటుంబసభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.ఎవరైనా ఇతనికి సంబంధించిన వివరాలు గానీ ఆచూకీగాన్ని తెలిసినట్లయితే 8712682093 నంబర్ కు తెలియచేయగలరని అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్



కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రా మంలో గేదె జాతి,ఆవు జాతి పశువులకు గురువారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణా టీకాల కార్యక్రమం నిర్వ చారు.ఈ కార్యక్రమాన్ని ఖమ్మం అసిస్టెంట్ డైరెక్టర్ డా.శ్రీరమణి పర్యవేక్షి ంచారు. రైతులు పశువులకు విధిగా గాలికుంటు నివారణ టీకాలను వేయించాలని ముచ్చర్ల పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ కోరారు.ప్రభుత్వ పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రలు,రైతులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుశిక్షే భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త



:మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష విధించడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్సై తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ముగ్గురిపై కేసు నమోదు కేసి భద్రాచలం జ్యుడిషియన్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివ నాయక్ ముందు హాజరు పరచగా.. ముగ్గురికి మూడు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని తెలియజేశారు. కావున వాహనదారులు గమనించి మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష సైతం పడుతుందని, పునరావృతం అయితే లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడవడం వలన రోడ్డు ప్రమాదాలు సంబవించి ఎదురుగా వచ్చే అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నారని, దేశంలో ఇలా యేటా లక్షపైనే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పేర్కొన్నారు. కావున వాహనదారులు తమ వెంట సరైన ధృవపత్రాలు ఉంచుకుని వాహనాలు నడపాలని, మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

కల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవా



స్తత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అనుచరుడు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు చెన్నూరు గ్రామానికి చెందిన కొడవటి వెంకటేశ్వరరావు (కెవిఆర్) కుమారుడు కొడవటి వెంకట శేషసాయి ప్రేమ్ కుమార్ (22) హైదరాబాద్ స్వగృహం లో రాత్రి 12.30 గంటల సమయంలో గుండెపోటుతో మృతిచెందారు. కల్లూరు మండల కాంగ్రెస్ శ్రేణులు నివాళులర్పిస్తు కె.వి.ఆర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నిషేధిత గంజాయి పట్టివేత



భద్రాచలంక్రైం,ప్రభాతవార్త ::

నిషేధిత గంజాయిని గురువారం భద్రాచలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆ శాఖ సీఐ రహిమున్నీసాభేగం వెల్లడించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ... ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఖమ్మం డిప్యూటీ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి, జిల్లా అధికారి ఎస్.జానయ్యల ఆదేశానుసారం కూనవరం రోడ్డులోని ఆర్టీవో కార్యాలయం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక కారు అనుమానస్పదంగా రావడంతో ఆపి తనిఖీ చేయడం జరిగింది. కారులో నిషేధిత గంజాయి ఉండటాన్ని గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకున్నామని, 24.9 కేజీల గంజాయి లభ్యమైందని, గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన కారును, ఒక మొబైల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని గంజాయి తరలిస్తున్న మహ్మద్‌హస్సన్ అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.12,50,000లు ఉంటుందని తెలియజేశారు. తనిఖీలలో ఎక్సైజ్ శాఖ హెడ్‌కానిస్టేబుల్ ఆలీం, కానిస్టేబుల్ కే.బాబు, వీ.వీరబాబు, టీ.లలిత, ఎం.నీలవేణి, ఎం.కిరణ్, ఆర్.రాకేష్, ఎం.మనోహర్, ఆర్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

తల్లాడ, అక్టోబర్ 30, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో పలు ప్రాంతా ల్లో మెంత తుఫానుకు నష్టపోయిన పంటలను గురువారం సిపిఎం తల్లాడ మండల కమిటీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బాదిత రైతులు తమ బాధలను సిపిఎం నాయకుల ముందు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నష్టాలను ఎదుర్కొని కోటి ఆశలతో ఈ సంవత్సరం వ్యవసాయాన్ని సాగుచేసిన రైతాంగానికి ఈ సంవత్సరం అధిక వర్షాలు కారణంగా చీడపేడలు ఎక్కువయ్యాయని అనేక వ్యయ ప్రయాసలకు తట్టుకొని పండించిన పంట చివరి దశలో వచ్చిన మెంతా తుఫానుకు తుడిచిపెట్టుకుపోయింది అని అన్నారు. పత్తి ఎకరానికి మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వస్తుందని, క్వింటాకు 4,500 నుండి 5000 వరకు కొనుగోలు జరుగుతుందని పత్తి తీయటానికి అయ్యే కూలి ఖర్చు ఫోను క్వింటాకు 3000 రూపాయల లోపు అంటే ఎకరానికి 10 నుంచి 12000 మాత్రమే వస్తుందని పండించడానికి అయ్యే ఖర్చు 60 వేల వరకు వస్తుంది అని కౌలు రైతులకు అదనంగా ఇంకో 25 వేల రూపాయల ఖర్చు వస్తుందని అన్నారు. రైతులు ధైర్యంగా, ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని రైతులకు నాయకులు భరోసా కల్పించారు. పత్తికి ఎకరానికి 50,000 వరికి ఎకరానికి 40000 మిరప రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణపు కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, కర్లకంఠ శ్రీనివాసరావు, పులి వెంకట నరసయ్య నాయుడు, శ్రీనివాసరావు, తూము శ్రీనివాసరావు కళ్యాణపు వీరయ్య దారెల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## వార్త పత్రికలో వచ్చిన కథనానికి ధైర్యంగా ముందుకొచ్చి కంప్లైంట్ చేసిన మహిళ







వైరా టౌన్ అక్టోబర్ 30 (ప్రభాత వార్త)

వైరా ఆర్టీసీ బస్టాండ్ సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న నాగిరెడ్డి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని. వార్తా పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి. గత కొద్ది రోజుల క్రితం నా మీద కూడా ఇలాగనే జరిగిందని చెప్పడానికి భద్రాచలం నుంచి వైరా బస్టాండ్కు ఒక మహిళ ధైర్యంగా ముందుకు వచ్చి నాగిరెడ్డి పై మహిళ ఫిర్యాదు చేసింది. సదరు మహిళ వైరా బస్టాండ్ లోని విధులు నిర్వహిస్తున్న ఎస్ ఎం వెంకటేశ్వర్లకు లికిత పూర్వకంగా ఫిర్యాదు అందజేసినారు. అంతేకాకుండా తోటి ఉద్యోగుల మీద కూడా తన పెత్తనం చెలాయిస్తూ నాకు ఎండి తెలుసు ఇంకా డిఎం తెలుసు అని బెదిరింపులు కు పాల్పడుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఆ ఫిర్యాదు మేరకు మధిర డిఎం శంకర్రావు విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని చెప్పి ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చేపల వేటకు వెళ్ళిన యువకుడు గల్లంతు గాలింపు చర్యలు వేగవంతం

కామేపల్లి,అక్టోబర్ 30 ప్రభాతవార్త :



చేపల వేటకు వెళ్ళిన యువకుడు గల్లంతైన సంఘటన కామేపల్లి మండలంలో గురువారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.పాతలిం గాల చెరువు వద్ద చేపల వేటకు వెళ్ళి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు జారీ వరదలో పడటంతో గోవింద్రాల గ్రామానికి చెందిన యువకుడు బానోత్ శ్రీను గల్లంతు అయ్యాడు.దీంతో విషయం తెలుసుకున్న తహసీల్దార్ సిహెచ్ సుధాక ర్, సీఐ ఎన్.సాగర్,ఎంపిడిఓ జి.రవీంద ర్, ఎస్సై పి.సతీష్ చేరుకొని ప్రమాద స్థలా న్ని పరిశీలించారు.అనంతరం గాలింపు చర్యలు చేపట్టారు. యువకుడు గల్లంతు అయిన విషయం తెలుసుకున్న ప్రజలు భారీగా చెరువు వద్దకు చేరుకున్నారు.

## తుఫాన్ ప్రభావం విద్యార్థులపై పడకుండా చూడండి

**-విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించండి**

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**



భద్రాచలం,ప్రభాతవార్త :

మొంథా తుఫాన్ ప్రభావం వలన రాష్ట్రంలో అధిక వర్షాలు కురుస్తున్నందున గిరిజన గ్రామాలలో చెరువులు, కుంటలు కాలువలు పొంగి గ్రామాలలో వరద నీరు రాక వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నందున ఈపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ, వరద తాకిడికి గురి అయ్యే పాఠశాలల పట్ల సంబంధిత హెచ్ఎం వార్డెన్ పిల్లలు బయటకు వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ ప్రభావం వలన జిల్లాలోనీ మారుమూల గిరిజన గ్రామాలలో అత్యధికంగా వర్షాలు కురుస్తున్నందున గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పరిరక్షణ చాలా జాగ్రత్తగా చూడాలని, ప్రతి ఇన్స్టిట్యూషన్లలో పాడుబడ్డ భవనాలు ఉంటే పిల్లలు అక్కడికి వెళ్లకుండా చూడాలని, వర్షం కురిసే సమయంలో కరెంటు స్తంభాలు మరియు కరెంటు వైర్లకు దూరంగా ఉండేలా చూడాలని, పాఠశాల పరిసరాలు, వంటగది శుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రిపూట పిల్లలు బయటకు రాకుండా చూడాలని, పిల్లలకు వడ్డించే ఆహారము వేడిగా ఉన్నప్పుడే అందజేయాలని అన్నారు. పొంగుతున్న వాగులు నీటి కుంటల వైపు పిల్లలు సరదాగా సెల్ఫీలు దిగడానికి వెళ్లి ప్రమాదాల బారిన పడవచ్చని అందుకు పిల్లలు ఎవరు ఆ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పిల్లలు వర్షంలో తడిసి అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత ఏఎన్ఎం లను అందుబాటులో ఉంచుకొని సరిపడా మందులు దగ్గర పెట్టుకునేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా మారుమూల మండలాలలోని ఆదివాసి గ్రామాలలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, హెచ్ఎం,వార్డెన్లు మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ స్థానికంగా ఉండి పిల్లల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని, తుఫాను ప్రభావం వలన ఏమైనా ఇన్స్టిట్యూషన్లు కూలిపోయే స్థితికి వస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పిల్లలకు కాచి చల్లార్చిన గోరువెచ్చని మంచినీరుని ప్రతిరోజు తాగేలా చూడాలని అన్నారు.

## గిరిజన గర్భిణీలకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలి

**సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

బూర్గంపహాడ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

అకాల వర్షాలు కురుస్తున్నందున మారుమూల మండలాల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలలోని గిరిజన కుటుంబాలు ముఖ్యంగా గిరిజన గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సేవలు అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ డాక్టర్లకు సూచించారు. గురువారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సిహెచ్ సి ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరును సిహెచ్సి లో నిర్వహిస్తున్న రికార్డులు, సిహెచ్సి లోని వార్డులు, రోగులకు అందుచున్న సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు .అనంతరం ఆయన మాట్లాడుతూ సిహెచ్ సి పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ , మలేరియా టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నందున సిహెచ్సీలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలని, సిహెచ్సీ లలో గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, డెలివరీ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని, సిహెచ్ సికి



వచ్చే రోగుల పట్ల మర్యాద పాటించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి తగినన్ని మందులు అందించాలని అన్నారు. సిహెచ్సి పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని, ఇంటి ముందు ఇంటి వెనక నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియజేయాలని, డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండుట వలన దోమలు ప్రబలి మలేరియా, టైఫాయిడ్, డెంగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సిహెచ్సి లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకొని, మలేరియా డెంగ్యూ మరణాలు సంభవించకుండా చూడాలని అన్నారు. సిహెచ్సీ ఆవరణలో చెత్తాచెదారం ఉండకుండా చూడాలని టాయిలెట్ బాత్రూం లు ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని అన్నారు. అనంతరం తానే స్వయంగా బ్లడ్ టెస్ట్ చేయించుకుని తనకు ఎటువంటి వ్యాధి సోకిందో దానికి సంబంధించిన రిపోర్టులు తనకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత, డాక్టర్ అమరేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా తప్పులు లేకుండా చేయాలి

**ఐటిడిఏ పిఓ రాహుల్**

బూర్గంపహాడ్ , అక్టోబర్ 31 ,ప్రభాత వార్త:

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ జాబితా ఎటువంటి తప్పులు లేకుండా చాలా పకడ్బందీగా తయారు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ కేటగిరీల వారీగా బిఎల్ఓ బి.ఎల్.ఓ ఈ యాప్ కు సంబంధించిన అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్. ఐ. ఆర్ నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేషన్ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002లో చేసిన ఎస్ఐఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు వేగవంతం



చేయాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ నిర్వాణ చేసే కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ ఐ ఆర్ డేటా 2025 ఎస్ఐఆర్ డేటాతో సరిచూసుకోవాలని ఈ రెండు జాబితాలలో కామన్ గా ఉండే పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటర్లుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తప్పనిసరిగా ధ్రువీకరించాలని అన్నారు. ఈ శనివారం నాటికి పూర్తిస్థాయిలో ఓటర్ జాబితా మ్యాపింగ్ పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రసాద్, ఆర్ ఐ నరసింహారావు, వీర్రాజు, జిపిఓ శ్రీనివాస్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపికలో కొరవడిన పారదర్శకత



దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక నాయకులు గుర్తిస్తారా లేదా అధికారులు గుర్తిస్తారా అని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ.. అంజి పాక గ్రామపంచాయతీ పరిధిలో రెండు రెవిన్యూ గ్రామాలు ఉన్నాయని, అంజి పాక గ్రామపంచాయతీకి 24 ఇల్లు మంజూరు అయితే కేవలం జడ్.వీరభద్రపురం గ్రామానికి ఐదు ఇల్లు మాత్రమే కేటాయించారని, మిగిలిన 19 ఇల్లు అంజి పాక గ్రామానికి కేటాయించారని, ఏ ప్రతిపాదికంగా వారిని గుర్తించారని ప్రశ్నించారు. జడ్.వీరభద్రపురం గ్రామంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు అనేకం ఉన్నాయని, కనీసం గ్రామ సభ కూడా నిర్వహించకుండా అధికారులు ఇష్టానుసారంగా ఎలా గుర్తిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసారు. అర్హులైన పేదవారిని గుర్తించి పారదర్శకంగా ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ... మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొరసా చిలకమ్మ,మండల కమిటీ సభ్యులు సరియం కోటేశ్వరరావు, కొమరం చంటి, సరెయం రాజమ్మ, కల్లూరి లక్ష్మణరావు, సత్తిబాబు, చిట్టిబాబు,నరసింహారావు, భద్రమ్మ, గంగమ్మ, జానకి, రేవతి, వెంకటమ్మ,జ్యోతి, నరసమ్మ, సమ్మక్క,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ బంద్ సక్సెస్ విజయవంతం**

భద్రాచలంక్రైం,ప్రభాతవార్త :

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా గురువారం భద్రాచల పట్టణంలో బంద్ విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీంద్ర అన్నారు.ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, ఆల్ ప్రొఫెషనల్ డిగ్రీ,పీజీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు బంధు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో వున్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని, ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని, సర్టిఫికెట్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసి వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తక్షణమే బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. నేడు జరిగిన బంద్ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని, విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాలకు సిద్ధపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గద్దం చందు వర్దన్, దేవా, సందీప్ ,సురేష్ ,కిషోర్, రామ్ కుమార్, సాయి ,తదితరులు పాల్గొన్నారు.







## శిథిలమైన రోడ్డుకు మరమ్మత్తులు

**-మానవత్వం చాటుకున్న మర్సం శంకర్**

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన గుండాల కాలనీ నుంచి భద్రాచలం వైపు గల రహదారి పూర్తిగా శిథిలమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న ఆటో యూనియన్ జేఏసీ భద్రాచలం ప్రెసిడెంట్ మర్సం శంకర్, యూనియన్ సభ్యుల సహకారంతో రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించారు. భారీగా పడిన గుంతలలో మట్టిని పోయించి పూడ్చారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా మొలిచిన చెట్లను సైతం తొలగించారు. మానవత్వంతో స్పందించి మరమ్మత్తులు చేయడానికి ముందుకు వచ్చిన మర్సం శంకర్ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జేపీసీ సెక్రటరి కాకాని సురేష్, సభ్యులు కొత్తపల్లి నాగేంనరద, రాము, చంటి, రఘు, దుర్గాప్రసాద్, సాత్విక్, గుండాల కాలనీ యువకులు మైసాక్షి రాకేష్, గంట అఖిల్, కొత్తపల్లి వెంకట్, సుదర్శన్ పాల్గొన్నారు.

## భద్రాచలం ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ అవగాహన సదస్సు

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా గురువారం భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్లో డీఎం జంగయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ... విజిలెన్స్ (నిజాయతీ, పారదర్శకత) యొక్క ప్రాముఖ్యత, అవినీతి నిరోధక విధానాలు సంస్థపై ఉద్యోగుల నైతిక బాధ్యతల గురించి వివరించారు. విజిలెన్స్ అనేది అవినీతి నిర్మూలన ఆయుధమని, సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి నిజాయతీగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎం (టీ) ఆర్.రామయ్య, ఆర్టీసీ హెడ్కానిస్టేబుల్ డీ.కే.పీ.ఏ.రాజు, సుమారు 30 మంది ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటుపడాలి

**-దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య**

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించిన చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమంలో భాగంగా గురువారం దుమ్ముగూడెం మండల కేంద్రంలోని ఆశ్రమ హై స్కూల్ (ఏహెచ్ఎస్) నారాయణరావుపేటలో విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాల గురించి సీఐ వెంకటప్పయ్య గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డ్రగ్స్ వినియోగం వలన వ్యక్తిగతంగా, ఆర్థికంగా,సామాజికంగా జరిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటుపడాలని, డ్రగ్స్ మహమ్మారి బారిన పడవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ హైస్కూల్ హెడ్ మాస్టర్ కుంజా శ్రీనివాస రావు ,సీనియర్ ఉపాధ్యాయులు కారం సర్వేశ్వర రావు దొర, పాఠశాల సిబ్బంది,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీహెచ్సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్వో



దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పిహెచ్సిను గురువారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డా.చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్సి పరిసరాల పరిశుభ్రత, రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిదంగా మందుల వివరాలు ఫ్లస్ డెలివరీలా గురించి పి హెచ్ సి డాక్టర్ రేణుక రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ వెంకటనరసమ్మ, హెచ్వీ అమ్మాజీ, ఫార్మసిస్టు కృపారాణి, స్టాఫ్ నర్స్ సుజాత, హెచ్చ్ఏ నాగేశ్వరరావు, ఎల్.టి సురేష్,ఆశలు పాల్గొన్నారు.

## కార్మికవర్గం వందేళ్ల ఉత్సావాల్లో భాగస్వామ్యం కావాలి...

**- డిసెంబర్ 26న ఖమ్మం నగరానికి తరలిరావాలి**

**- హక్కుల సాధన, పరిరక్షణ ఏఐటీయూసీతోనే సాధ్యం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:

సిపిఐ వందేళ్ల ఆవిర్భావ ఉత్సావాల్లో సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు భాగస్వామ్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు పులిపునిచ్చారు. పట్టణంలోని పెద్దబజార్ ఏరియాలో గురువారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ పెద్దబజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు... డిసెంబర్ 26తో సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తిచేసుకొంటోందని, ఈ సందర్భంగా ఖమ్మంలో జాతీయ స్థాయి శతవసంత బహిరంగ సభ నిర్వహించబోతున్నామని, ఈ ఉత్సావాలను 40దేశాలకు చెందిన ప్రతినిధులు, దేశ నలుమూలల నుంచి కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుంచి లక్ష మందిని తరలించే లక్ష్యంతో ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో కార్మికవర్గం ఏఐటీయూసీ జెండానీడలో తమ హక్కులను పరిరక్షించుకొంటూ, నూతన హక్కుల సాధనకోసం పోరాడుతున్నారని, హక్కుల సాధన, పరిరక్షణ కేవలం ఏఐటీయూసీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం సిపిఐ వందేళ్ల ఉత్సావాల ప్రచార కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగిలి, వెలిశాల వెంకన్న తదితరులు

## ముగిసిన ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఆర్చరీ పోటీలు



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెంలోని కిన్నెరసాని ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో జరగవలసిన సబ్ జూనియర్ బాలబాలికల సెలక్షన్ ట్రయల్స్ వర్షాల కారణంగా ర్యాంకింగ్ పద్ధతిలో ఈ యొక్క సెలక్షన్ ట్రైల్స్ ను నిర్ణయించారు. గత 15 రోజులలో క్రీడాకారులు కనబరిచిన ప్రతిభను ఆధారంగా తీసుకొని అధిక స్కోర్ పాయింట్స్ సాధించి ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి లో జరిగే ఆర్చరీ టోర్నమెంటుకు పంపించడం జరుగుతుంది అని ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శంకరయ్య పత్రిక ప్రకటనలో చెప్పడం జరిగింది. ఈ యొక్క ఆర్చరీ టోర్నమెంట్ కు ఎంపికైన క్రీడాకారులు.. ఇండియన్ రౌండ్ బాలురులో కే.రామచరణ్, ఎం.చరణ్, కే.దిలీప్ కుమార్, కే.వినోద్ కుమార్, వి.సంతోష్, జి.విజయవర్ధన్, ఇండియన్ రౌండ్ బాలికలలో ఈ. అవంతిక, బి.సంజనా శ్రీ, పి.వర్షిత, కే.జోష్న, ఎం గౌతమి, జే.సంస్కృతిలతో పాటు రికర్వ్ బాలురుల విభాగంలో టి.వెంకట యోగేశ్వర్, డి.ఆదిత్య ప్రకాష్ టి.మోహన్ రెడ్డి, పి.దేవాంగ్ స్వామి, కాంపౌండ్ బాలుర విభాంగంలో బి.శివ శశాంక్ ఎంపికయ్యారు.

## విద్యార్థులకు ఆన్లైన్ ఓపెన్ హౌస్

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:






పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందుబాటులో ఉన్న స్కూల్ విద్యార్థులు స్వయంగా ఓపెన్ హౌస్ ను సందర్శించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కొత్తగూడెం పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా డాగ్ స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్, షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించారు. అలాగే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, షీ టీం, సైబర్ క్రైమ్ పోలీసుల పనితీరు, భరోసా సెంటర్ ప్రాముఖ్యత, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం వంటి వాటిని గురించి విద్యార్థులకు పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలను వివరించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు చేపట్టే కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మనందరి భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్, 1టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, భరోసా సెంటర్ ఎస్సై అరుణ, షీ టీం ఆర్ఎస్సై రమాదేవి మరియు ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం అధికారులు, డాగ్ స్క్వాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్, మెడికల్ కార్డ్ రెన్యువల్ చెయ్యాలి

**రుద్రంపూర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల మెడికల్ కార్డ్ రెన్యువల్ చెయ్యాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పెన్షన్ రెన్యువల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమాన్ని సింగరేణి యాజమాన్యంతో కలసి చేపట్టిన కార్యక్రమాన్ని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు స్వాగతిస్తుందని తెలిపారు, కాని సింగరేణి విశ్రాంతి ఉద్యోగులు ప్రతి సంవత్సరం పెన్షన్ కొరకు లైఫ్ సర్టిఫికెట్ తో పాటు సింగరేణి యాజమాన్యం జారీ చేసిన కంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికేర్ స్కీం(సిపిఆర్ఎంఎస్) మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు రిటైర్డ్ ఉద్యోగితో పాటు భాగస్వామి కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరముందని, పెన్షన్ కొరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ వారికి, సిపిఆర్ఎంఎస్ కార్డు రెన్యువల్ కొరకు సింగరేణికి సమర్పించాలని, సిఎంపిఎఫ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమంలో సిపిఆర్ఎంఎస్ కార్డు రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 స్పెషల్ డ్రైవ్ శిబిరాల్లో కొంతమంది విద్యావంతులైన సింగరేణి ఉద్యోగులను నియమించి రిటైర్డ్ ఉద్యోగుల సిపిఆర్ఎస్ కార్డు రెన్యువల్ చేయడం వలన విశ్రాంతి ఉద్యోగులకు శ్రమ తగ్గడానికి దోహద పడుతుందని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల తరుపున యాజమాన్యాన్ని మెమోరాండం ద్వారా కోరారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవాళ్లు మంతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, వంగ వెంకట్, క్రిస్టోఫర్, హుమాయూన్, రాజేశ్వరరావు, బండారి మల్లయ్య, మధుకృష్ణ, అబ్బాస్, అలీ, షబ్బీర్, అల్లి మోహన్, మరియు తాతిదారులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## 150 మస్టర్లు లేకపోతే చర్యలే...

**- ఏరియా జీఎం షాలేం రాజు**

రుద్రంపూర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:



విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు సవరించిన సర్కులర్ ను సింగరేణి యాజమాన్యం జరిచేసిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం ఏరియా లో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుతూ... సిఆర్‌పి/ పిఈఆర్/ ఐఆర్/ డి/ 1252, తేదీ. 23.10.2025 (క్రానిక్ అబ్సెంటీయిజం – దీర్ఘకాలిక గైర్హాజరు) విధులకు గైరుహాజరు అవుతున్న ఉద్యోగులకు కంపెనీ ఉత్పత్తి, ఉత్పాధకథను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం వారు భూగర్భ గని (అండర్గ్రౌండ్) లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రతి నెల 16 మస్టర్లు తగ్గకుండా, ఉపరితల గనులలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రతి నెల 20 మస్టర్లు తగ్గకుండా విధులకు హాజరు కావలసినదిగా సర్కులర్ నందు తెలియజేశారని అన్నారు. అలాగే ఇంతక పూర్వము కంపెనీ విధులకు గైరుహాజరు అవుతున్న ఉద్యోగులకు క్రమశిక్షణ చర్యలలో బాగంగా సంవత్సరకాలంలో (జనువరి నుండి డిసెంబర్ వరకు) 100 మస్టర్లు చేయని వారికి ఇచ్చు అభియోగపత్రము (చార్జిషీట్) లను ఇకమీదట 150 మస్టర్ల కన్నా తక్కువ మస్టర్లు చేసిన వారిని ధీర్ఘకాలిక గైర్హాజరు ఉద్యోగులుగా పరిగణించి క్రమశిక్షణ చర్యలలో బాగంగా అభియోగపత్రము (చార్జిషీట్) జారీచేసి కంపెనీ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఇట్టి విధులకు గైరుహాజరు అవుతున్న ఉద్యోగులకు కంపెనీ ఉత్పత్తి, ఉత్పాధకతను విఘాతం కలిగించేవారిగా పరిగణించి యాజమాన్యం కఠినమైన చర్యలను తెసుకుంటుందని తెలియజేశారు. ఉద్యోగులందరు విధులకు సక్రమంగా హాజరవుతూ, కంపనీ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ కంపెనీ పూరోబివృద్ధికి తోడ్పడాలి అలాగే విధులకు దీర్ఘకాలిక గైర్హాజరు చేస్తున్న ఉద్యోగులను యాజమాన్యం వారు తీసుకున్న నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని సక్రమంగా విధులకు హాజరవుతూ వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను కూడా మెరుగుపరుచుకోవాల్సిందిగా జిఎం ఎం. షాలేం రాజు ఉద్యోగులందరికీ కోరారు.

## జూలూరుపాడు అటవీశాఖలో... విచారణ ఏమైంది..!?

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 30:** జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని గుండెపుడి, నల్లబండబోడు బీట్ అటవీ ప్రాంతాల్లో కొంతకాలంగా దర్జాగా సాగుతున్న కలప మాఫియా ఆగడాలను "వార్త" దినపత్రిక కథనాలతో వెలుగులోకి తీసుకొచ్చింది. స్పందించిన అటవీశాఖ జిల్లా అధికారి విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే గుండెపుడి అటవీ బీట్ ప్రాంతంలో అటవీ శాఖకు చెందిన జామాయిల్ ప్లాంటేషన్ లోని చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి కలపను తరలించిన విషయాన్ని గుర్తించారు. కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, టాస్క్ ఫోర్స్ డిఆర్ఓ సలూజ సిబ్బందితో కలిసి గుండెపుడి బీట్ లోని జామాయిల్ ప్లాంటేషన్ లో చెట్లను తనిఖీ చేశారు. చెట్లను నరికి కలపను తరలించడం, కలపను అనంతారం గ్రామం సమీపంలో కొందరు వ్యక్తులు దాచిన విషయం విచారణలో తేలడంతో కేసు నమోదు చేశారు. అయితే అటవీశాఖ ప్లాంటేషన్లోని జామాయిల్ చెట్లను నరకటం, కలపను తరలించుకుపోవడం వంటి విషయాలపై విచారణ జరిపి వారం రోజులు గడుస్తున్నా ఎటువంటి శాఖపరమైన చర్యలు లేకపోవడంతో... విచారణ ఏమైంది.. అనే విషయం ఈ ప్రాంత ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంకా అదే ప్రాంతంలో ఉన్న ఎన్నో ఏళ్ళనాటి అటవీశాఖ జామాయిల్ ప్లాంటేషన్లలో కూడా కొంతకాలంగా చెట్లను నరికి కలపను అపహరించారనే ఆరోపణలు కూడా తలెత్తుతున్నాయి. సహజ అడవుల రక్షణ పక్కన పెడితే, లక్షల రూపాయల ఖర్చు చేసి పెంచిన అటవీశాఖ ప్లాంటేషన్లలో విలువైన కలప సంపద మాఫియా పాలవుతున్నా పట్టించుకోకపోవడం పట్ల ఆశాఖ తీరుపై విమర్శలు తలెత్తుతున్నాయి.

# సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిన యాజమాన్యం...

**- ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వెల్లడి**



**రుద్రంపూర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

సింగరేణి లో అనారోగ్యంతో మెడికల్ అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్ లకు ఏఐటియుసి కృషి వల్ల సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు సింగరేణి యాజమాన్యం గురువారం ఆదేశాలు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సింగరేణి లో గతంలో గుర్తింపు సంఘం గా ఉన్న ఏఐటియుసి హయాం లో అనారోగ్యం తో మెడికల్ అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ కు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చే వారని, కాని 2018 మార్చి నుంచి దానిని నిలిపి వేసి సర్ఫేస్ లో జనరల్ మజ్దూర్, క్యాటగిరి వన్ లో పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని, దీని వల్ల సింగరేణి లో చాలా మంది మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ చాలా మానసికంగా, ఆర్థికంగా నష్టపోయారని, దీనికి కారణం అప్పటి గుర్తింపు సంఘం టిబిజికెఎస్ యాజమాన్యం అవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవడం లో వైఫల్యం చెందినందునే మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ కు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నో సార్లు వీరి గురించి ఏఐటియుసి అనేక విధాలుగా ఆందోళన కార్యక్రమాలు, పోరాటాలు మరియు మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ చేసిన ఆందోళనల కు ఏఐటియుసి అండగా నిలిచినప్పటికిని టిబిజికేఎస్ సంఘం యాజమాన్యం పై ఒత్తిడి చేయడం లో వైఫల్యం చెందిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో 2023 లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో మైనింగ్ స్టాఫ్ కు, ట్రేడ్స్ మెన్ లకు అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ ఐన వారికి సూటబుల్ జాబ్ ఇప్పిస్తామని ఏఐటియుసి ఇచ్చిన హామీ మేరకు యాజమాన్యం పై ఒత్తిడి చేసి నవంబర్ 28,2024 న జరిగిన డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం మరియు మార్చి 7, 2025 న సి అండ్ ఎండి స్థాయి సమావేశం లో పట్టుబట్టి గత ఒప్పందం ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం దీనిపై అంగీకరించి ఒక కమిటీ వేసి పరిష్కారం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం గా అనగా మార్చి 2018 నుండి జూలై 2025 వరకు జరిగిన కార్పొరేట్ మెడికల్ బోర్డు లో అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ కు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు యాజమాన్యం గురువారం ఆదేశాలు జారీచేసిందని ఆయన పేర్కొన్నారు, ఇది ఏఐటియుసి సాధించిన ఘనత అని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుసగా ఒకటొకటిగా గా అమలు చేసేందుకు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మిగతా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# నూతన ఎంపీడీవో అజయ్‌కు సత్కారం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 30:**

జూలూరుపాడు ఎంపీడీవోగా నూతనంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పూరేటి అజయ్ ను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ ఏపీవో రవికుమార్, సిబ్బంది కృష్ణ ప్రసాద్,రవి, నాగమణి, ప్రసాద్, నాగరాజు, జోధాబాయి, వీరభద్రం, ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు రమేష్, రవి, వీరభద్రం, షరీఫ్, హరికిషన్, బాల్యా, నాగేష్, నాగమణి, లక్ష్మి ్మ, జగదీష్, నరేష్ పాల్గొన్నారు.




# రేపు ఫోరెన్సిక్ సాక్ష్యంపై అవగాహన సదస్సు

**- జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ వెల్లడి**

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల కోసం ఫోరెన్సిక్ సాక్ష్యం పై అవగాహన కార్యక్రమం – ఒక జ్ఞాన సమీక్ష శీర్షికతో అవగాహన సదస్సు నవంబర్ 1 శనివారం ఉదయం 10:30 గంటలకు కొత్తగూడెం అడ్వకేట్స్ లైబ్రరీ హాల్‌లో నిర్వహించబడుతోంది. విజయవంతం చేయాలనీ జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ పిలుపునిచ్చారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతోంది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గోపికృష్ణ , మహిళా కన్వీనర్ సుంకర భానుప్రియ మాట్లాడుతూ...నేటి న్యాయవ్యవస్థలో ఫోరెన్సిక్ మరియు శాస్త్రీయ సాక్ష్యాలు అత్యంత కీలకమైనవని, న్యాయవాదులు ఈ రంగంలో అవగాహన పెంపొందించుకోవడం ద్వారా న్యాయ సాధనలో మరింత సమర్థవంతంగా వ్యవహరించాలని, ఈ కార్యక్రమం ప్రతి న్యాయవాదికి ఒక కొత్త దిశ చూపుతుంది. అందువల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదులందరూ ఈ అవగాహన సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ ఎర్రగోళ (ఫౌండర్,డైరెక్టర్ – ప్రోబ్ ల్యాబ్ ఫోరెన్సిక్, హైదరాబాద్) ప్రధాన వనరుల నిపుణుడిగా పాల్గొని ఖిఖిపాలీగ్రాఫిక్,ఫింగర్‌ప్రింట్ టెస్టులు, నార్కో



విశ్లేషణ, లై డిటెక్షన్, సంతకం పరీక్ష, డిజిటల్ ఎవిడెన్స్, ఫోరెన్సిక్ ల్యాబ్ విధానాలు, శాస్త్రీయ విశ్లేషణ పద్ధతులుఖి తదితర అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనలతో అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లా న్యాయమూర్తి పి. వసంత్ ప్రధాన అతిథిగా, అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సారిత విశిష్ట అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా యూనిట్ సభ్యులు అడపాల మహాలక్ష్మి, యండి.సాధిక్ పాషా, ఎర్రపాటి కృష్ణ, యెర్రా కామేష్, అంబటి రమేష్, నరసింహ చారి, ఆడపాల పార్వతి, నీలవేణి, మారపాక రమేష్, దొడ్డా సామంత్, మేకల దేవేందర్, పాల రాజశేఖర్, పగిడిపల్లి శ్రీకాంత్ వడ్లకొండ హరిప్రసాద్, లక్ష్మీ సరిత, అంకుష్ పాష , ఇందిరా ప్రియదర్శిని, బేబీ షామిలి ధరావత్ రాధాకృష్ణ, ఎర్ర శ్రీను, పడిసిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- సిపిఐ( ఎం) ఆధ్వర్యంలో కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**

**కల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన పేదలు సిపిఐ( ఎం) ఆధ్వర్యంలో గురువారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఐ( ఎం ) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఐ( ఎం ) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడారు. కాకర్లపల్లి గ్రామ సమీపంలో నిరుపయోగంగా ఉన్న పాత ఎన్టీఆర్ కాలువను సింగరేణి మట్టితో పూడ్పించి పేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించాలన్నారు. గ్రామంలో ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఐ (ఎం) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేక పర్యాయాలు వినతి పత్రాలు ఇచ్చిన నేటికి సమస్యను పరిష్కరించలేదన్నారు. బోడు కాలనీలో సి,సి రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న కోనేరు ( నీటి కుంట )ను ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పైన తెలిపిన సమస్యలు పరిష్కారం కొరకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రం అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో ఎన్ఎస్పి బస్టాప్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సిపిఎం మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావ్, ఐద్వా డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, పార్టీ మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనందన్ రావు, కువారపు లక్ష ్మణరావు, కావూరి వెంకటేశ్వరరావు, బెజవాడ లక్షీ ్మనారాయణ, కిష్ట లక్షి ్మ , రజియా, యాకుబ్ పాషా, వారాల కుమారి, కొనపాకుల కొనపాకుల రాజు, బొమ్మన బోయిన భాగ్యలక్షి ్మ, ఎర్ర గొర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి

**లక్షీ ్మదేవిపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



మండలంలోని తెలగ రామవరం గ్రామానికి చెందిన బాలెబోయిన రాజు మరణించారు. విషయం తెలుసుకున్న తూము చౌదరి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, మృతుని కుటుంబాన్ని పరామర్శించి, అండగ ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పంటల సాగులో కలుపు నివారణకు వినియోగించే అత్యంత విషపూరితమైన పారాక్వాట్ అనే గడ్డి మందును కొందరు క్షణికావేశంలో తాగి ప్రాణాలు కోల్పోతున్నారని, దీనిని నిషేధించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. తక్షణమే గడ్డి మందును బ్యాన్ చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, బలరాం నాయక్, యాసరపు నరసింహారావు, గుండ్ల రవి, మాచర్ల శ్రీను, వెంగళరావు, పురుషోత్తం, అంతటప్పుల కృష్ణ, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# (హెచ్142)యూనియన్ కృషి ఫలితమే...

**- టీజీజెన్కో ఉద్యోగ ఆర్టిజన్లకు కోటి 20 లక్షల ప్రమాద బీమా**

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142)యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రామారావు ఆధ్వర్యంలో దఫ దఫాలుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులకు మెమొరాండాలను ఇస్తూ.. టీజీ జెన్కోలోని ఉద్యోగులకు, ఆర్టిజన్లకు శాలరీ అకౌంట్లు కలిగి ఉన్నట్లయితే వారికి ఒక కోటి 20 లక్షల ప్రమాద బీమాను, సాధారణ మరణం చెందినట్లయితే 10 లక్షల రూపాయల ఉచిత భీమా ను ఇచ్చేలా కృషి చేయాలని కోరడమైనది. గురువారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో హైదరాబాదు విద్యుత్ సౌదా లో జి వీర మహేందర్ టీజీ జెన్ కో డైరెక్టర్ (ఫైనాన్స్ కమర్షియల్)తో చర్చల అనంతరం.. సంయుక్తంగా మ్యూచువల్ ఆఫ్ అండర్స్టాండింగ్ (ఎం ఓ యు )ను కుదుర్చుకోవడం జరిగింది. ఈ బీమా వర్తింపుతో ఉద్యోగులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం

## - పనుల నిర్వాహక సంస్థ ఎండి వినీత్ రెడ్డి

**మధిర అక్టోబర్ 30 ప్రభాతవార్త :**



మధిర పట్టణం మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలోనే పున: ప్రారంభించి త్వరితగతిని పూర్తి చేస్తామని నిర్వాహక సంస్థ ఎండి వినీత్ రెడ్డి తెలిపారు. గురువారం మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ డి ఈ నరేష్ రెడ్డి తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు తోపాటు ఇతర అధికారులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా వినీత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా రూ.128 కోట్ల అంచనా తో చేపట్టిన ఈ పనులు 30 కిలోమీటర్ల మేర చేపట్టడం జరిగిందన్నారు. వర్షాల ప్రభావంతో పనులకు ఆటంకం ఏర్పడిందని తిరిగి ఆగస్టులో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినప్పటికీ తరచుగా కురుస్తున్న వర్షాలతో పనులను చేపట్టలేకపోయామని అన్నారు. మధిర పట్టణంలో అర్థంతరంగా ఆగిపోయిన పనుల వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్న విషయం పై తమవల్ల జరిగిన ఆలస్యంపైవిచ్చార వ్యక్తం చేశారు. ఈ పనులను వర్షాలు తగ్గ ముఖం పట్టిన వెంటనే తిరిగి ప్రారంభిస్తామని, నాణ్యత ప్రమాణాలతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

# మానవత్వాన్ని చాటుకున్న సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు "బండి రమేష్"

## - "మృతుడు పుల్లయ్య పాడేమోసి పలువురికి ఆదర్శంగా నిలిచిన సిపిఎం రాష్ట్ర నాయకులు బండి రమేష్

## - కుల మతాలకతీతంగా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచిన సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్‌ను అభినందించిన గ్రామస్తులు

## - బండి రమేష్ పాడే మోయటం గ్రామంలో చర్చనీయాంశం



**ముదిగొండ ప్రభాతవార్త:** కుటుంబ బంధాలు, బంధుత్వాలు దూరమై,ఆప్యాయత,ప్రేమ అనురాగాలకు అర్థం మారిపోయి మనుషుల మధ్య స్వార్థం పెరిగి,మంచితనాన్ని మరిచిపోయి, కులం,మతం అంటూ బతుకుతున్న ఈరోజుల్లో ఎర్రజెండా నీడలో కులమతాలకతీతంగా ఓ మానవతామూర్తి, మానవ విలువలకు ప్రతిరూపంగా నిలిచిన నిగర్వి,నిండు మనసు ఉన్నవారు,గొప్ప మనసుతో నిరుపేద దళిత వృద్ధుడు పాడే మోసి మానవత్వం బతికే ఉందని చాటి చెప్పిన ఘటన మండలపరిధిలో చిరుమర్రి గ్రామంలో గురువారం జరిగింది.వివరాలు ఇలా.చిరుమర్రి గ్రామానికి కదు పేదరికంలో అనుభవిస్తూ నిరుపేద దళిత కుటుంబానికి చెందిన పాతకోటి పుల్లయ్య(65) అనే వృద్ధుడు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మృతుడు పుల్లయ్యకు నాఅన్నవాళ్ళు ఎవరు లేరు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, అన్నాదమ్ములు,అక్కచెల్లెళ్ళు లేరు. సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ నాయకత్వన,పార్టీ గ్రామ శాఖ, కాలని ప్రజలు, పుల్లయ్య బంధుమిత్రులు ఆర్థిక సాయంతో పుల్లయ్య అంత్యక్రియలు నిర్వహించారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తోపాటు,సిపిఎం మండల నాయకులు కోలేటి ఉపేందర్ మృతుడు పుల్లయ్య పాడేమోసి మానవత్వాన్ని చాటుకున్నారు.మృతుడు పుల్లయ్య,మరదలు కూతురు ఉమ తలకొరివి పెట్టారు.ఈసందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రక్తసంబంధం కంటే,వర్గ సంబంధం గొప్పదన్నారు.మనుషులంతా ఒకటేనని, అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందన్నారు. అంటరానితనం పోవాలని మనుషుల మధ్య ఐక్యత పెరిగి కలిసిమెలిసి ఉండాలన్నారు.కుల వివక్షత నిర్మూలించేందుకే పుల్లయ్య పాడే పట్టేనన్నారు.అనంతరం పుల్లయ్య మృతదేహానికి బండి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దాతృత్వం, ఔదార్యం చూపుతూ నిండు మనసుతో పుల్లయ్య పాడేమోసిన బండి రమేష్ ను గ్రామస్తులు,కాలనీ ప్రజలు అభినందించారు.కాగా బండి రమేష్ అక్కడే ఉండి పుల్లయ్య దహన సంస్కారం పూర్తి చేయించడం విశేషం.ఈవిషయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.బండి రమేష్ పుల్లయ్య పాడే మోయటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ పలువురు చర్చించుకున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి సామినేని రామారావు,గ్రామ మాజీ సర్పంచ్ ఇనుప బాబు,పార్టీ నాయకులు బండి శేఖర్, సామినేని రాంబాబు,ఇనప ఉపేందర్,కాలని పెద్దలు ఇనప వీరయ్య, గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మత్తు పదార్థాలు అందజేస్తే కఠిన చర్యలు తప్పవు

## - సీఐ మురళి హెచ్చరిక



**ముదిగొండ ప్రభాతవార్త:** పాఠశాలలు, కళాశాలల సమీపంలో మత్తు పదార్థాల విక్రయంపై ముదిగొండ పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నట్లు సీఐ మురళి హెచ్చరించారు. యువత భవిష్యత్తు దృష్ట్యా విద్యార్థులకు గుట్కా, అంబర్ వంటి మత్తు పదార్థాలు విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సీఐ మురళి ఆదేశాల మేరకు ఎస్సై హరిత, కృష్ణ ప్రసాద్‌లు ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని దుకాణాలను తనిఖీ చేశారు. విద్యార్థుల చెడు వ్యసనాలకు దారితీసే మత్తు పదార్థాలను విక్రయించవద్దని దుకాణదారులకు సూచించారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసై తమ భవిష్యత్తు నాశనం చేసుకోకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.విద్యార్థినులు పాఠశాల, కళాశాలకు వెళ్లే సమయాల్లో ఎవరు అల్లరి లేదా వేధింపులకు పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్‌ను మరింత విస్తృత పోలీసులు తెలిపారు.

# అనర్హులకు పోస్టింగ్ ఇచ్చి, అర్హులకు అన్యాయం చేశారు

## - స్టేషన్ తడికలపూడి పాఠశాలలో బాధితుల ఆందోళన

**టేకులపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ స్కూళ్లలో టీచర్, ఆయా పోస్టుల నియామకాల్లో అనర్హులకు పోస్టింగ్‌లు ఇచ్చారని బాధితులు ఆరోపించారు. నోటిఫికేషన్ రద్దు చేసి అర్హులను నియమించాలని కోరారు. గురువారం మండలంలోని తావుర్యాతండా పంచాయతీ స్టేషన్ తడికలపూడి ప్రాథమిక పాఠశాల వద్ద పలువురు బాధితులు సుమారు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. స్టేషన్ తడికలపూడి ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్, ఆయా ఇద్దరు గురువారం విధుల్లో చేరేందుకు రావడంతో వివాదం మొదలైంది. ఈ పంచాయతీకి చెందిన తమకు అన్ని అర్హతలున్నా నిబంధనలకు విరుద్ధంగా ఇతర పంచాయతీల నుంచి టీచర్, ఆయాలను నియమించారని బాధిత అభ్యర్థులు బానోత్ మంజుల, బొర్రా స్వరూపరాణి ఆరోపించారు. ఈ విషయమై ఎంఈఓ జగన్‌ను వివరణ కోరగా.. నియమ నిబంధనలు ప్రకారమే నియామకాలు చేపట్టడం జరిగింది. దరఖాస్తులను అమ్మ ఆదర్శ కమిటీలకు సూచించిన పేర్లను కలెక్టర్ కి పంపించడం జరిగింది అని తెలిపారు. వారు ఎంపిక చేసి వివరాలు పంపిస్తే, కలెక్టరు నివేదిస్తామని పేర్కొన్నారు. కాగా పైలట్ ప్రాజెక్టు జిల్లాలో 21 ప్రీ ప్రైమరీ స్కూళ్లను ప్రారంభించనున్నారు. వీటిల్లో స్టేషన్ తడికలపూడి ప్రాథమిక పాఠశాల కూడా ఉంది. పాఠశాలల్లో టీచర్, ఆయా పోస్టుల భర్తీకి ఆగస్టు 26న నోటిఫికేషన్ విడుదల చేశారు.




# బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమ పోరుబాట

## - బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

**మధిర అక్టోబర్ 30 ప్రభాతవార్త :**



స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో 42 రిజర్వేషన్ సాధించేత వరకు ఉద్యమిస్తామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు. గురువారం ఆయన మధిర సిపిఐ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవితో కలసి విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న బీసీ ఉద్యమాన్ని అనగదొక్కేందుకు ప్రయత్నం చేస్తున్న బిజెపి నిజస్వరూపాన్ని బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ మైనారిటీలు గమనించాలని, ఇటీవల కొంతమంది కొన్ని పత్రికలు కొంతమంది ఉద్యమకారులు బిసిలకు ఎస్సీలు వ్యతిరేకంగా ఉన్నారని వ్యాఖ్యలు చేస్తున్నారని అది నిజం కాదని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగతో పాటు అనేకమంది ఎస్సీ నాయకులు ప్రొఫెసర్ ఖాసీం డా.విశారదన్ మహరాజ్ లాంటి అనేక మంది బీసీ ఉద్యమానికి ఇప్పటికే మద్దతు ప్రకటించి ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న అస్తిత్వ ఉద్యమాలను ప్రస్తుత తరుణంలో బీసీ ఉద్యమానికి బలహీనపరిచేందుకు బిజెపిలోని కొంతమంది కావాలనే ఇలాంటి కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని, ప్రజా ఉద్యమాలు ఏనాటికి అపజయం పాలు కావని అనేది చరిత్ర చెబుతున్న సత్యం అని ఆయన ఉద్ఘాటించారు ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లతో పాటు చట్టసభల్లో 50 రిజర్వేషన్ సాధించేవరకు మడమ తిప్పని పోరాటం చేస్తామని, 56 గా ఉన్న బీసీలు ఐక్యమైతే గ్రామపంచాయతీ వార్డు మొదలుకొని ప్రధాని వరకు అందరూ బీసీలు అవుతారని బీసీలకు రాజ్యాధికారం చేతికి వస్తే బీసీలకు కావలసిన అన్ని రకాల చట్టాలు అమలు చేసుకుంటారనే విషయాన్ని ప్రతి బీసీ వ్యక్తి గమనించాలని, 2028 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి బీసీ కూడా బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి బీసీల సత్తా చాటాలని అందుకు క్షేత్రస్థాయిలో ఉద్యమాల నిర్మాణ చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చిలకరాజు శ్రీనుకొమర్రాజు వెంకట్ బత్తిని శ్రీనివాస గౌడ్ ఉన్నారు.

# ఖమ్మం జిల్లా అండర్17 గేమ్స్‌కు భరత్ విద్యార్థుల ఎంపిక

**మధిర అక్టోబర్ 30 ప్రభాతవార్త:** ఇటీవల నిర్వహించిన మండల క్రీడలలో ప్రతిభ చూపించిన భరత్ విద్యానికేతన్ మధిర విద్యార్థులు మాదినీడు బాలు కుమ్మద నాగచంద్రిక లు అండర్ 17 క్రీడలలో ఖమ్మం జిల్లా స్థాయిలో



జరగబోయే కబడ్డీ క్రీడలకు ఎంపికయ్యారు. నవంబర్ 2న జరగబోయే క్రీడలలో ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే గేమ్స్ లో వీరు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈవిద్యార్థులను భరత్ స్కూల్ మేనేజ్మెంట్ శీలం విద్యాలత, వెంకటరెడ్డి , ప్రిన్సిపల్స్ జె. కోటేశ్వరరావు, టి. ఉమాదేవి , డీన్స్ రవీందర్ రెడ్డి ,స్రవంతి, పిఈటిలు సిహెచ్. నీలిమ, జి .రవి అభినందించారు.

# విజిలెన్స్ నిత్య జీవితంలో భాగంగా కావాలి...

**- ప్రతి అంశాన్ని మానవీయ కోణంలో చూడాలి**

**- దోషులను పట్టుకోవడమే కాదు... తప్పులను ముందుగానే నివారించడమే నిజమైన విజిలెన్స్**

**- విజిలెన్స్ డీజీ శిఖా గోయల్**



**కొత్తగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

ప్రతీ వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి, నిజాయతీల అత్యున్నత ప్రమాణాలను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ పేర్కొన్నారు. భారతీయ ఇతిహాసాలతోపాటు శతాబ్దాలుగా వస్తున్న వారసత్వ విలువల్లోనూ సత్య, ధర్మ మార్గంలో వెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రబోధించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విజిలెన్స్ వారోత్సవాలను కేవలం వారం రోజులకు పరిమితం చేయకుండా అన్ని రోజులు కూడా నిబద్ధతతో పనిచేయాలన్నారు. నీతి, నిజాయతీ, పారదర్శకత పాటించడం వల్ల కష్టాలు మాత్రమే మిగులుతాయని, పనులు పూర్తి కావన్న అపనమ్మకాన్ని దూరం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రతీ అంశాన్ని మానవీయ కోణంతో చూడాలన్నారు. నిజాయతీతో పనిచేయడం ద్వారా ఢిల్లీ మెట్రో రైలును సకాలంలో, తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలమని శ్రీధరన్ నిరూపించారని, సహకార రంగంలో పారదర్శకతను పాటించడం ద్వారా అమూల్ ద్వారా క్షీ ర విప్లవాన్ని సృష్టించిన కురియన్లు కూడా నైతిక విలువలకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ఇలా ఎందరో వ్యక్తులు నిజాయతీతో సేవలు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారని తెలిపారు. అదే సమయంలో నిజాయతీగా ఉంటూ పనులు చేయకపోవడం కూడా నేరమే అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పౌరులకు పారదర్శక సేవలు అందించడం ద్వారా అవినీతిని కట్టడి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. విజిలెన్స్ అంటే ప్రతీ ఒక్కరినీ నేరస్థులుగా చూడటం, నేరస్థులను పట్టుకోవడం కాదని, నేరం జరగకుండా, ఎవరూ నేరం చేయడానికి సిద్ధపడకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే విజిలెన్స్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నిజాయతీగా పనిచేసిన వారి గొప్పతనం గురించి సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, ఆత్మ సంతృప్తి కోసం అంతరాత్మను వంచించుకోకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించే అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ.. సింగరేణి 136 ఏళ్ల ప్రస్తానంలో సాధించిన విజయాలను, సింగరేణి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చేపడుతున్న విస్తరణ ప్రణాళికలను, సింగరేణిలో మహిళా సాధికారత కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం శిఖా గోయల్ను ఘనంగా సన్మానించారు. సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి...

**- జిల్లా కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కొత్తగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా తుఫాను ప్రభావం ఉన్న జిల్లాల్లో ప్రభుత్వం పూర్తిస్థాయి అ ప్ర వ త్త త తో వ్య వ వా రి స్తో ం ద ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, అన్ని విభాగాలు సమన్వయంతో అత్యవసర చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి పరిస్థితులను సమీక్షి ంచారు. భద్రతా, సహాయక చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. "వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇవాళ్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నాను. రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి, పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిస్తాను," అని ముఖ్యమంత్రి తెలిపారు. తుఫాను ప్రభావిత జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు అండగా నిలవాలని, ప్రతి స్థాయిలో అధికారులు ప్రజలతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆయన ఆదేశించారు. "ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎవరి ప్రాణ నష్టం జరగకూడదు, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అధికారులు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలి," అని సీఎం అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రమాదకర ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్‌లు ఏర్పాటు చేయాలని, వాగులు, వంకల వద్ద ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అవసరమైనచోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని, అత్యవసర వైద్య సేవలను తక్షణం అందుబాటులో ఉంచాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షి త ప్రదేశాలకు తరలించడమే కాక, డ్రోన్ల ద్వారా తాగునీరు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. వరంగల్‌లో వరద బాధితులకు సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను తక్షణం అక్కడికి తరలించాలని, హైడ్రా సిబ్బంది మరియు సహాయక సామాగ్రిని వినియోగించి ప్రజలకు తక్షణ సాయం అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారుల తో కలిసి పాల్గొన్నారు.



# చేతులు జోడించి వేడుకుంటున్నా...

**- యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు**

**- హృదయాన్ని తాకిన ఏఎస్పీ విక్రాంత్ ప్రసంగం**

**- చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం అంశంపై అవగాహన**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**





చేతులు జోడించి వేడుకుంటున్నా.... యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు.... మీకు బంగారు భవిష్యత్తు ఉంది.... మంచివైపు అడుగులు వేయండి... ఒకసారి మత్తు పదార్థాలకు బానిస అయితే... పోలీసులు గాని, వైద్యులు కానీ, ఇంకా ఎవరూ సహాయం చేయలేరు... తప్పటడుగులు వేయకండి... అంటూ మాట్లాడిన భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ప్రసంగం పలువురు హృదయాన్ని తాకింది. ఒక పోలీసు ఉన్నతాధికారి ఈ విధంగా మాట్లాడటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. వివరాలలోకి వెళ్తే .. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే అంశంపై గురువారం భద్రాచలం పట్టణ సిఐ నాగరాజు ఆధ్వర్యంలో రాజుల సత్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ...డ్రగ్స్ వలన కలిగే నష్టాల గురించి వివరించారు. డ్రగ్స్ వినియోగం వలన వ్యక్తిగతంగా, ఆర్థికంగా,సామాజికంగా జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత పాటుపడాలని, డ్రగ్స్ మహమ్మారి బారిన పడవద్దని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం బ్రోచర్లను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఏఎస్పీ ప్రసంగం హిందీలో ఉన్నా కానీ ఆయన డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్న విధానం ... డ్రగ్స్ ను నిర్మూలించాలనే తాపత్రయంతో కూడుకున్న వేదన పలువురిని చెమర్చింది.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సతీష్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, పట్టణ ప్రముఖులు, ఆటో డ్రైవర్లు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

**- కౌన్సిలింగ్ ఇచ్చిన కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహ్మాన్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 30:**





మండల పరిధిలోని జూలూరుపాడు గ్రామానికి చెందిన అబ్బాయి, ఇదే మండలం అన్నారుపాడు గ్రామానికి చెందిన అమ్మాయి కొంతకాలంగా ఇరువురు ప్రేమలో పడ్డారు. వీరు ఇరువురు ఓ పుణ్యక్షేత్రంలో పెళ్లి చేసుకుని రక్షణ కల్పించాలని గురువారం స్థానిక పోలీసులను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఇరువురి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. ప్రేమ జంటకు, తల్లిదండ్రులకు ఎస్ఐ బాదావత్ రవి కౌన్సిలింగ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. కానీ కుటుంబ సభ్యులు కొందరు ఒప్పుకోకుండా పోలీస్ స్టేషన్లో గొడవకు దిగారు. ఒక దశలో స్టేషన్ ముందు ఘర్షణ వాతావరణం నెలకొంది. పరిస్థితిని గమనించిన ఎస్సై రవి, సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి స్టేషన్కు చేరుకున్న ప్రేమ జంటకు చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు అందరినీ స్టేషన్కు దూరంగా వెళ్లగొట్టారు. విషయం తెలుసుకున్న కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్, చుంచుపల్లి, కొత్తగూడెం త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాయల వెంకటేశ్వర్లు, శివప్రసాద్, సుజాతనగర్ ఎస్సై రమాదేవి, లక్ష్మీ ్మదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి, చుంచుపల్లి ఎస్సై ఉమ, చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ సిబ్బంది జూలూరుపాడు పోలీస్ స్టేషన్కు చేరుకుని శాంతి భద్రతల చర్యలు చేపట్టారు. అనంతరం కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహ్మాన్ ప్రేమజంట యువతీ, యువకునితోపాటు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ ప్రేమ జంట ఇరువురు మేజర్లు అని, పోలీస్ స్టేషన్లో గొడవకు దిగి, విధులకు ఆటంకంపరచిన వ్యక్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు



# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్‌లు విజవంతం

**- ఉచిత కళ్ల జోళ్ళు పంపిణి చేసిన సూపరిడెంటెండెంట్ డాక్టర్. నరేందర్**



**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 30(ప్రభాతవార్త):**

మ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి వచ్చిన కంటి భాదితితులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలకు నమ్మకం పెరిగేలా కృషి చేశారని ఆసుపత్రి సూపరిడెంటెండెంట్ డాక్టర్. నరేందర్ అన్నారు. గురువారం స్థానిక ఆసుపత్రి లో సీనియర్ కంటి శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్. రాములు నాయక్ కంటి శస్త్ర చికిత్స చేసిన వారికి సువరిడెంటెండెంట్ ఉచితంగా కాళ్లజోళ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి లో అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని ప్రవేట్ హాస్పిటల్ వెళ్ళి ఆర్ధిక ఇబ్బందులు పడొద్దని సూచించారు. కంటి వైద్య నిపుణులు రాములు నాయక్ ఎన్నో కంటి ఆపరేషన్లు విజయవంతంగా చేశారని ఇలాంటి డాక్టర్ల వలన ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల పై నమ్మకం కలుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ రాంబాబు, డాక్టర్ జయంతి డాక్టర్ ఐషా, నర్సింగ్ ఆఫీసర్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# భక్తి ప్రపత్తులతో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన





**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాత కాలజ్ఞాన తత్త్వవేత్త, మహా యోగి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధనోత్సవాలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గురువారం స్థానిక గాంధీచౌక్ లో బ్రహ్మంగారి భక్తులు, స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఖమ్మంలోని ప్రధాన వీరబ్రహ్మేంద్ర స్వామి మండపం వద్దకు ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రీ స్వామి వారి చిత్రపటానికి, పాదుకలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి కాలజ్ఞానంలోని పద్యాలను, తత్త్వ కీర్తనలను భక్తులు ఆలపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ నృత్య ప్రదర్శనలను ఎంపిక చేసి, కళాకారులకు తిలక్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం గావించారు. ఈ సందర్భంగా సమాజం కోసం పాటుపడాలని, సత్యం, ధర్మం మార్గంలో నడవాలని ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయినా యర్రం బాలగంగాధర్ తిలక్ భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు పాల్గొని, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సేవలను కొనియాడారు. ఖమ్మం వాసులు అత్యంత భక్తి ప్రపత్తులతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధనోత్సవాలను జరుపుకొని, ఆయన అందించిన ఆత్మజ్ఞాన సందేశాన్ని మరోసారి స్మరించుకున్నారు. కార్యక్రమంలో ..స్తంభాద్రి ఖమ్మం నగర స్వర్ణకార సంఘం అధ్యక్షులు కడలి పరబ్రహ్మాం ప్రధాన కార్యదర్శి చిట్టోజు చిదంబరా చారి కోశాధికారి ఉప్పరపల్లి దుర్గాప్రసాద్ కొమ్మోజు శ్రీనివాస్ మరియు కిల్లంపల్లి నాని కడియం నాగకృష్ణ బంగారు వినయ్ నామగిరి సంతోష్ చిన్నబాబు నల్లమాటి సత్యనారాయణ అరసవిల్లి అబ్బులు పోటోజు పవన్ , తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం వర్తక సంఘం ఎన్నికల హోరాహోరీ

**- మూడు ప్యానెల్‌ల పోటీ నామినేషన్ల హడావుడి ముగింపు**

**- మేళ్లచెరువు ప్యానెల్ సమగ్ర బరిలో**

**- ఎగుమతి శాఖ ఓటర్లు కింగ్ మేకర్లు**

**- పోలింగ్ నవంబర్ 16న**



**ఖమ్మం గాంధీ చౌక్ అక్టోబర్ 30 (ప్రభాతవార్త):**

ప్రతిష్టాత్మకమైన ఖమ్మం వర్తక సంఘం (చాంబర్ ఆఫ్ కామర్స్) ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ నిన్నటితో ముగిసింది. మొత్తం 76 పదవులకు గాను 118 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజున మేళ్లచెరువు ప్యానెల్ తరఫున అధ్యక్షుడిగా మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా బత్తిన నరసింహారావు (తీవి), ప్రధాన కార్యదర్శిగా జి.వై. నరేష్, సహాయ కార్యదర్శిగా ముత్యం ఉప్పల్‌రావు, తల్లాడ రమేష్, సెంట్రల్ ఈసీ నెంబర్‌గా వెడల శ్రీనివాసరావు, రాయపూడి రవికుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఇక మరొక ప్యానెల్ తరఫున కురివెళ్ల ప్రవీణ్, గుడవర్తి శ్రీను బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా కోదు మూరి మధుసూదన్ రావు కూడా తన అనుచరులతో వచ్చి నామినేషన్ వేశారు. ఎన్నికల అధికారిగా పి.బి. శ్రీరాములు విధులు నిర్వర్తిస్తున్నారు. మొత్తం 1305 మంది సభ్యులలో ఎగుమతి శాఖకు చెందిన 538 ఓటర్లు ఉన్నందున వీరి ఓట్లు ఎవరి వైపు మొగ్గుతాయన్నదే గెలుపు ఓటములను నిర్ణయించనుంది. పోలింగ్ నవంబర్ 16న జరగనుంది.

# ఆరోగ్యం పట్ల అప్రమత్తం వహించండి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి**

**- స్కూల్‌లో వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్‌ఓ**



**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 30(ప్రభాతవార్త):**

తుఫాన్ ప్రభావం వల్ల గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తముగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి కళావతి భాయి అన్నారు. గురువారం నగరంలోని కాల్వొడ్డు ప్రాంతంలోని 47 వ డివిజన్ బొక్కలగడ్డ ఏరియా లోని కాలగొడ్డు ప్రాంతం, మంచికంటినగర్ ఆర్చి, మున్నేరు వొడ్డు ప్రాంతాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి సందర్శించారు. ఈ సందర్భంగా మున్నేరు పరివారక ప్రాంత ప్రజలకు సూచనలు అందిస్తూ...ఇళ్లలోకి వచ్చిన వరద నీరు త్రాగు నీటి వసతులతో కలుషితం కాకుండా చూసుకోవాలని, తాజాగా వండిన వేడి ఆహారాన్ని తీసుకోవాలని, ఆహార పదార్థాలను సురక్షి తంగా నిల్వ చేసుకోవాలని, గోరువెచ్చని నీరు తాగాలని తెలిపారు. జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి వొళ్ళునొప్పులు వీరేచనలు, వంతులు మొదలైన ఆరోగ్య సమస్యలు వుంటే సమీప ప్రాంతంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సందర్శించి తక్షణ వైద్య సేవలు తీసుకోవాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వెంకటేశ్వర నగర్ పరిధిలోని జూబ్లీపుర సబ్ సెంటర్ , నయా బజార్ స్కూల్లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సందర్శించి ఓ.పి రిజిస్టర్ ను తనిఖీ చేశారు. శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డా. నాగమణి , హెల్త్ సూపర్వైజర్లు జయపాల్, శారద, ఏ.ఎన్.ఎం. శిరీష మొదలైన వారికి విధుల్లో పాటించాల్సిన విషయాలను తెలియజేశారు.

# వైద్య సేవ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి

**- ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాల పూర్తి వివరాలు సేకరించాలి**

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.కళావతి బాయి**

**- ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫామ్‌పై సమీక్షా సమావేశం**

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):**





ప్రైవేట్ హాస్పిటల్లో వైద్య సేవలు ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆసుపత్రి యాజమాన్యాల పూర్తి వివరాలు సేకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. గురువారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ లో జిల్లా ప్రోగ్రాం అధికారులతో ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫామ్(ఐ.హెచ్.ఐ.పి.) పై డి.ఎం.హెచ్.ఓ. డా. బి. కళావతి బాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కమీషనర్, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, మరియు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వారి ఆదేశానుసారం జిల్లా లో వైద్య ఆరోగ్యాశాఖ ద్వారా అందుతున్న సేవలు ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేస్తున్నప్పటికినీ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా లబ్దిదారుల వివరాలు, లభిస్తున్న సేవలు కూడా ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలనీ, ప్రైవేట్ ఆసుపత్రుల. మెనేజింగ్ డైరెక్టర్ ల డాటాను సేకరించాలని, అందుకుగాను ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు, ఓనర్లు, మేనేజింగ్ డైరెక్టర్ వివరాలు పేరు, కాంటాక్ట్ నంబర్, ఆధార్, మెయిల్ ఐ. డి, పుట్టినతేది మొదలైన వివరాలు అందించాలని, అలాగే లాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ ల వివరాలను కూడా గూగుల్ స్ప్రెడ్ షీట్ లో వెంటనే నమోదు చేయాలని, కాబట్టి ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్ లు ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థ లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందికి సహరించి వివరాలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. సమీక్షలో జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటరమణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. చందు నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డి.ఎస్.ఓ.వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన శెట్టి

**ఖమ్మం అర్బన్ 30 (ప్రభాతవార్త):**

ఆర్ డబ్ల్యూ ఎస్‌లో డిఈగా ఉన్నతమైన బాధ్యతలను నిర్వహించి గురువారం పదవి విరమణ పొందుతున్న తెడ్డు అర్జున్ రావుని కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు శాలవతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఏ ఈ లు టి.శ్రీనివాస్, వి.రాకేష్, డి చైతన్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం శెట్టి రంగారావు మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలలో అలుపు లేకుండ నిర్వహించిన అర్జునరావు నేటి నుండి ప్రశాంతమైన జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరారు.



## గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయాలి

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 30 :**



గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు,ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నందుకు పిల్లల విద్యాభ్యాసం కాస్త మెరుగుపడిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం అశ్వాపురం మండలంలోని కోరం వారి గూడెం,రామవరం గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల మరియు వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించారు. పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల యొక్క విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని చాలా వరకు పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల యొక్క పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, అయినా ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది గమనించాలని, పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్ 2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు గణితం కు సంబంధించిన ఉద్దీపకం వరకు బుక్స్ 2 లోని అంశాలు పిల్లల చేత రాయించాలని అన్నారు. జిపిఎస్ పాఠశాలలో చదివే ప్రతి పిల్లవానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు చాలా వరకు అర్థం చేసుకుంటున్నారని, ఉపాధ్యాయులు ఇంకా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉద్దీపకం వర్క్ బుక్ 2 నిర్వహణపై ప్రత్యేక బాధ్యతతో పిల్లలకు తప్పనిసరిగా ప్రతి అంశం తెలిసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి గాంధీ, ఉపాధ్యాయులు సాయం కృష్ణయ్య, శోభన్ బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## యూ డైస్ ప్లస్ నిర్వహణపై దిశా నిర్దేశం

**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 30:**



యూ డైస్ ప్లస్ నిర్వహణ పై అశ్వాపురం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయుల తో మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు సమావేశంలో మాట్లాడుతూమండలం లోని ప్రతి పాఠశాలలో అన్ని తరగతులు విద్యార్థులు సంఖ్య కచ్చితంగా నమోదు అయ్యి ఉండాలని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ముఖ ఆధారిత హాజరు కచ్చితంగా ఉండాలని, గైర్హాజరు ఉండకూడదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి పాఠశాల ఆవరణలో ఖచ్చితంగా పలు రకాల మొక్కలు కరివేపాకు, మునగ, చింత ఉసిరి, పనస, వెలగ, మారేడు, నేరేడు, పూల మొక్కలు మరియు ఔషధ మొక్కలు ఉండాలని, విద్యార్థులకు త్రాగునీరు, కరెంటు, మరుగుదొడ్లు సరిగా ఉండే విధంగా చూడాలని, విషయ సామర్థ్యాలు మరియు ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలపై పరిశీలన, ధ్రువీకరణ కోసం జిల్లా నుండి బృందాలు నవంబర్ మొదటి వారం లో వస్తారని అన్నారు. అనంతరం యూ డైస్ పై ఉపాధ్యాయులకు పాఠశాల, విద్యార్థుల పురోగతిపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెలముడుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపి వరప్రసాద్, సీతారామపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మేరీ శ్రీ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో 3.5 కేజీ గంజాయి పట్టుకున్న పోలీసులు

**-ముగ్గురుపై కేసు నమోదు**

**-మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30 ః**




మణుగూరులో 3.5 కేజీ గంజాయిని పట్టుకుని ముగ్గురుపై కేసునమోదు చేసి ఒక్కరిని అరెస్టు చేసినట్లు గురువారం మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి తెలిపారు. ఆయన గురువారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో విలేకర్లకు వివరాలు వెల్లడించారు. మణుగూరులోని గాంధీ బొమ్మ సెంటర్‌లో చల్లా శ్రీనివాస్ ఇంట్లో గాంజాయి ఉందనే ప్రజలు ఇచ్చిన పక్కా సమాచారంతో మణుగూరు సీఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో ఈ నెల 29న అతని ఇంట్లో సోదాలు చేసి 3.5కేజీ గంజాయిని స్వాధీనం చేసుకుని చల్లా శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా తన అన్న కొడుకు చల్లా సతీస్, అతని స్నేహితుడు రేపాకుల సాగర్ ఇద్దరు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు నుంచి గంజాయి తీసుకు వచ్చి ఇంట్లో నిల్వ ఉంచి అమ్ముతున్నట్లు విచారణలో తేలిందన్నారు. దీంతో ముగ్గురుపై కేసునమోదు చేసి చల్లా శ్రీనివాస్‌ను అరెస్టు చేసినట్లు, ఇప్పటికే చల్లా సతీష్‌ను, రేపాకుల సాగర్‌లను ములుగు జిల్లా పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం వచ్చి ఇచ్చిన సమాచారంతోనే ఈ గంజాయిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీఐ పాటి నాగబాబు, ఎస్సైలు పాల్గొన్నారు.

## మణుగూరులో మూడు వాహనాలకు నిప్పు..!

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30ః**



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో బి. చక్రపాణీ అనే వ్యక్తి చెందిన మూడు వాహనాలకు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ ఘటనలో ఆటో పూర్తిగా కాలిపోగా టాటా మ్యాజిక్ సీలింగ్, సీట్లు దగ్ధంకాగా కారు డ్యాష్ బోర్డు కాలి పోయింది. బాధితుని పిర్యాదు మేరకు మణుగూరు పోలీస్‌లు ఘటనా స్థలానికి చేరుకుని కాలిపోయిన వాహనాలను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పీఎఫ్ జమ వివరాలు అందజేయాలి

**-సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్‌కు ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్30 ః**



కొత్తగూడెం రీజియన్ స్థాయి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల పీఎఫ్ జమ వివరాలు అందజేయాలని కోరుతూ మనుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్డీ నాసర్ పాషా ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెంలో సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

## ఆర్థిక సహాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30ః**

మండలంలోని కొండాయిగూడెం గ్రామానికి చెందిన ఎరుపెల్లి లక్ష్మీ ఆనారోగ్యంతో బాధపడుతుడంగంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమెకు రూ 15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లేళ్ల కృష్ణ, అక్కి నర్సింహారావు, నాని, నతానేలు, సతీష్, పోతురాజు, కృష్ణ, శ్రీను, సిద్దు, మనోహార్, వంశీ, నాగేంద్రబాబు, చిన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాదాసు అఖిల్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30ః**




తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని, ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాదాసు అఖిల్ అన్నారు. ఆయన గురువారం మణుగూరులో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని, ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందన్నారు. ఈ సమావేశంలో మనోజ్‌కుమార్, తేజహర్ష, రోహిత్, మోహన్‌సాయి, శివ, సాయి అరుణ్, చరణ్, లక్ష్మీ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 30ః**

భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ (బీటీపీఎస్) నందు గురువారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈ బిచ్చన్న కార్మికులకు, ఉద్యోగులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు సూర్యనారాయణ, పార్వతి, డీవై సీసీఏ శ్రీనివాస్, విజిలెన్స్ డీఎస్పీ రమేష్, అసిస్టెంట్ కమాండ్‌డెంట్ తిరుపతి, డీఈ (సేఫ్టీ) ఆనంద్ ప్రసాద్, ఏడీఈ పీవీవీ రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**టేకులపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టేకులపల్లి మండలం లోని తంగెళ్ళ తండా గ్రామంలో పంటనష్టం జరిగిన వరి పొలాలను గురువారం సందర్శించరు.పంటలో నిల్వ ఉన్న నీటి నిలువలను త్వరగా బయటకి పంపాలని లేకపోతే పంటకు తీవ్ర నష్టం జరుగుతుంది వీలైనంత త్వరగా వరి పంటను కోయాలని అని సూచనలు చేశారు. అలాగే రైతులు ఉపాధి హామీ లో వున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మునగ పంట,పామ్ ఆయిల్ పంటలను వేసుకోవాలని అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. పశువుల షెడ్ ఏర్పాటు చేసుకొని పశువులను వ్యాధిల బారినుండి కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏవో బాబురావు, ఏ డి ఏ జి.లాలూ చాంద్, ఎం ఏ ఓ అన్నపూర్ణ,ఏ ఈ ఓ రమేశ్ రైతులు పాల్గొన్నారు.

# మూల బీజాన్ని మరిచిన సింగరేణి సంస్థ!

- అంధకారంలో బొగ్గు ట భవిష్యత్తు
- సిరులు కురిపించిన గడ్డకు చీకటి మిగిలింది
- ఉద్యోగాలు లేక జీవచ్ఛవంలా మారిన చదువుకున్న స్థానిక యువత
- కోల్ బెల్టులోని ఇతర ప్రాంతాల్లో జాబ్ మేళాలు
- జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జాబ్ మేళా నిర్వహించకపోవడం పట్ల యువత ఆగ్రహం

**ఇల్లందు, అక్టోబర్, 30 ప్రభాతవార్త :**

దేశానికి వెలుగులు పంచి బంగారు సిరులు కురిపించిన గడ్డకు చీకటి మిగిలింది. బొగ్గుకు మూలబీజం ఇల్లందులో పడింది. అప్పట్లో బ్రిటిష్ వారి చొరవతో బొగ్గును వెలికి తీశారు. నాటి నుండి బొగ్గుట ప్రాంతం ఏర్పడింది. సింగరేణి నామకరణంతో మా వృక్షంలా తయారై లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ విరజిల్లుతుంది. ఆ తర్వాత రాష్ట్రంలో కోల్ బెల్ట్ ఏరియాలు ఏర్పడ్డాయి. కానీ మహా వృక్షానికి పునాది లాంటి బీజం బొగ్గుటలోనే ఆరంభమైందన్న విషయాన్ని సింగరేణి సమస్త యాజమాన్యం విస్మరించింది. ప్రస్తుతం సిరులు కురిపించిన గడ్డకు చీకటి మిగిలింది. ఇక్కడ స్థానికంగా చదువుకున్న యువకుల నైపుణ్యాలు మరుగున పడుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు తరలుతున్నారు. ఉన్నవారు జీవచ్ఛవంలా మారి దొరికిన పనిని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. బొగ్గుట్టాలో బొగ్గు బావులు ఒక్కొక్కటిగా అంతరించిపోయిన నేపథ్యంలో నూతన భూగర్భ గనులు ఏర్పాటు చేసి యువతకు ప్రత్యక్షంగా, పరోక్షకంగా ఉపాధి అవకాశాలు కల్పించాల్సి న సింగరేణి యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది. సుమారు 100 సంవత్సరాలు పైగా ఇల్లందు బొగ్గు బావులపై ఎన్నో లక్షల కోట్లు గడిచిన యాజమాన్యం ఈ ప్రాంత మనుగడపై సీత కన్ను వేసింది. నిరుద్యోగ యువత ఉపాధి కల్పించి ప్రత్నామయ్య మార్గాలు చూపించాల్సి ంది పోయి తటస్థంగా ఉంటూ బావులను మూసివేస్తున్నారు. ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించి సింగరేణి సంస్థను కాపాడారు. మొహరం నాడు జరిగిన దుర్ఘటన సాక్ష్యంగా నాటి కార్మికుల త్యాగాల పునాదులపై సింగరేణి సంస్థ ఏర్పడిందన్న వాస్తవాన్ని యాజమాన్యం విస్మరించింది. నూతన ఓసి వస్తుందని ఇల్లందు యువత, ప్రజలను మభ్యపెడుతూ పనులు ఇప్పటికీ ఆరంభం కాకపోవడంపై ఇల్లందు మరగడం మీద యాజమాన్యానికి ఉన్న కృతజ్ఞతను స్పష్టంగా తెలియజేస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఏరియాలో ఉన్న నిరుద్యోగ యువత కోసం మెగా జాబ్ మేళాను జిల్లాలోని కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నిర్వహించకుండా రామగుండం ఏరియాలో నిర్వహించడం పట్ల కార్మికుల వారసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో జాబ్ మేళా నిర్వహించి ఇక్కడ ఉన్న యువతకు ఉపాధి కల్పిస్తే బాగుండేదని, టాలెంట్ ఉన్న యువత జిల్లాలో చాలామంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేయడం ఆలోచించదగిన విషయం. ఇప్పటికైనా సింగరేణి సంస్థ యాజమాన్యం బొగ్గుట మనుగడకు నూతన ఓసిని త్వరగా ప్రారంభించి స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంతోపాటు జాబ్ మేళాలు నిర్వహిస్తే ఈ ప్రాంత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- అఖిలభారత రైతు కూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మూడు మాలు

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త :**



మొన్నదా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి మూడ్ మాలు అన్నారు. గురువారం మండల పరిధిలోని పోచారం, కొమారారం, బోయ తండాలలో నష్టపోయిన పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా ఇల్లందు మండలంలో పత్తి, వరి, మిర్చి,మొక్కజొన్న పంటలను వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. ప్రభుత్వ అధికారులు వచ్చి సందర్శించిన దాఖలాలు లేవన్నారు. మొక్కజొన్న కింటాకు రూ. 2928, పత్తికి రూ.10075, వరికి రూ. 3100 మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. మిర్చి పంట గాలి దుమారానికి నేలకొరిగిందన్నారు. ఇల్లందు, కో మారారంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి అన్నారు. నవంబర్ 4వ తేదీన ఇల్లందులో నిర్వహించే ర్యాలీ ని రైతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను మోతిలాల్ జోగకృష్ణ, లక్షి ్మ, తుడుం శ్రీను, కోటు, శిరోమణి, రామ్ చంద్, లింగయ్య, దేవుల, బుజ్జి

# విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలు కావద్దు

- ఇల్లందు డీఎస్పి చంద్ర భాను



**ఇల్లందు, అక్టోబర్, 30 ప్రభాతవార్త :** విద్యార్థులు, డ్రగ్స్ కు బానిసలు కావద్దని ఇల్లందు డీఎస్పి చంద్ర భాను అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వినియోగంపై శరీరంలో వచ్చే అనారోగ్య సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకోవడంతో పాటు అనారోగ్య పాలవుతున్నారన్నారు. రోగ నిరోధక వ్యవస్థ బాగా దెబ్బతింటుందన్నారు. జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బతిని శరీరం నిరసించి పోతుందన్నారు. లివర్ పై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి పూర్తిగా చెడిపోతుందన్నారు. ఊపిరితిత్తుల పనితీరు మందగిస్తుందన్నారు. రక్తనాళాలు కుచించుకుపోయి, రక్త ప్రసరణకు ఆటంకాలు ఏర్పడతాయన్నారు. గుండె పనితీరు దెబ్బతింటుందని, అకస్మాత్తుగా గుండె పోటు వచ్చే ప్రమాదం ఉందన్నారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపిస్తుందన్నారు. మెదడు పూర్తిగా దెబ్బతిని మూర్ఛ, పక్షవాతం వంటి పరిస్థితులు తలెత్తుతాయన్నారు. చివరగా ఏం జరుగుతుందో మానసికంగా అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కావున క్షణికా మత్తు ఆనందం కోసం డ్రగ్స్ ను వినియోగిస్తే శరీరంలోని అవయాలకు నష్టం వాటిల్లుతుందని విద్యార్థులు గ్రహించాలని చైతన్యపరిచారు. అనంతరం డ్రగ్స్ ను తరిమి కొడదామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు హసీనా, సూర్యం పోలీస్ సిబ్బంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బొందల గడ్డగా మారిన 21 ఫీట్ ఏరియా

- సీపీఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ

**ఇల్లందు రూరల్, అక్టోబర్, 30 ప్రభాతవార్త :**



ఇల్లందు ఏరియాలోనే 21 ఫీట్ సింగరేణి యాజమాన్యం నిరక్ష ్యం వల్ల నేడు బొందల గడ్డగా మారిందని సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ అన్నారు. మండల పరిధిలోని 21 ఏరియాలోని బొల్లి నగర్ లో నెలకొన్న సమస్యలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో 21 ఏరియా కార్మికుల సంచారంతో కళకళ లాడేది అన్నారు. 20,21,22,23,24 ఫిట్ ఏరియాలో భూగర్భగన్లతో విరాజిల్లిందన్నారు. ప్రతిరోజు వేలాది మంది కార్మికులు విధులు నిర్వహించేవారు అన్నారు. విట్టల్ రావు మార్కెట్ ను (బెండు) మార్కెట్ గా పిలిచే వాళ్ళని గుర్తు చేశారు. గత 40 ఏళ్ల క్రితం వేసిన రోడ్డు శిథిలమైందన్నారు. రొంపేడు గ్రామపంచాయతీ దగ్గరగా ఉండటం వల్ల మెయిన్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాలువలో నిర్మించారన్నారు. కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటయ్యాక పాలకవర్గం ఏ లాంటి అభివృద్ధి చేపట్టలేదు అన్నారు. కల్తీ రామయ్య గుంపు నుండి మొండితోగు వరకు రోడ్డు ఇరువైపులా సైడ్ కాలువలు నిర్మించాలని, లేనిచో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి నీట మునుగుతున్నాయన్నారు. సైడ్ కాలువలు ఏర్పాటు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుల్తానా, సదయ్య, సారయ్య, లక్షి ్మ, అనిత, మమత, జయశ్రీ, చందు, కళ్యాణి, భార్గవి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విలువలకు కట్టుబడిన నికార్సైన కమ్యూనిస్టు కోడెం అనంతరాములు

- సీపీఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ

**ఇల్లందు రూరల్, అక్టోబర్, 30 ప్రభాతవార్త :**

సిపిఎం పార్టీ విలువలు క్రమశిక్షణకు కట్టుబడి అంకిత భావంతో పనిచేసిన నికార్సై న కమ్యూనిస్టు కోడెం అనంత రాములు అని సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ అన్నారు. గురువారం మండల పరిధిలోని సుందరయ్య నగర్ లో అనంత రాములు పదో వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితకాలం మొత్తం సిపిఎం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకే అంకితం చేసిన అనంత రాములు సేవలు మరువలేనివన్నారు. ఇల్లందు, ఖమ్మం, భద్రాచలం సిపిఎం కార్యాలయాల్లో అకౌంటెంట్గా, ఆర్గనైజర్ గా పని చేసి సేవలందించారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సి న బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడెం బోస్, అబ్బాస్, జై బున్నిసా, సోమ సుజాత, కృష్ణ, సురేష్, లావణ్య, సంధ్య, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు దృశ్యమాధ్యమం ద్వారా పాఠాల బోధన

### డిజిటల్ బోధనపై ఆసక్తి కనబరుస్తున్న విద్యార్థులు

### పెరుగుతున్న హాజరు శాతం

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):

అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అత్యంత ఆధునిక బోధనను అందిస్తున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొంది ంచడానికి,నైపుణ్యాభివృద్ధికి బాటలు వేస్తూ డిజిటల్ టెక్నాలజీని వినియోగించి పాఠాలు బోధిస్తున్నారు. భిన్నమైన సామాజిక, ఆర్థిక నేపథ్యం కలిగిన విద్యార్థులను 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి, భవిష్యత్తు సమాజ సవాళ్లను ఎదుర్కొనే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి సంప్రదాయ బోధనా పద్ధతులతో పాటుగా



మల్టిపుల్ ఫీచర్స్ డిజిటల్ స్క్రీన్ డివైజ్ పై తెలుగు, ఇంగ్లీషు లతో పాటు గణితం,సైన్స్, సోషల్ విషయాంశాలను ప్రతీరోజు విద్యార్థులకు అందిస్తున్నారు.డిజిటల్ సాధనాలు చూడడం, వినడంపై విద్యార్థులు చాలా ఆసక్తికనబరుస్తున్నారు. ఈ బోధన వల్ల విద్యార్థుల హాజరుశాతం గతం కంటే అధికంగాపెరిగిందని అంటున్నారు. గత విద్యా సంవత్సరంలోనే వినూత్న పద్ధతులతో బోధన జరపడం వలన 10వ తరగతిలో వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించడమే గాకుండా అత్యధిక మార్కులు సాధించి 6 గురు విద్యార్థులు అత్యున్నతమైన టెక్నాలజీ విద్యకు ట్రిపుల్ ఐటి బాసరలో సీట్లు సాధించారు. ఈ విద్యాసంవత్సరంలో కూడా అదే లక్ష్యంతో సాంకేతికతతో విద్యాబోధన చేస్తున్నారు. ఉపన్యాస విధానంలోని మూస పద్ధతిలో బోధించడం కన్నా డిజిటల్ బోధనలోని దృశ్యమాధ్యమం ద్వారా బోధన జరపడం విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అందుకే ఈ పద్ధతిని వినియోగించి మారుతున్న పద్ధతులకు అనుగుణంగా బోధన జరుపుతున్నామని ఉపాధ్యాయులు అంటున్నారు. బయాలజీ, ఫిజికల్ సైన్స్ పాఠ్యాంశాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ప్రయోగాలు చేయిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ విద్యను,బ్యూటీషియన్ విద్యను కూడా అందిస్తున్నారు.

**విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు: హెచ్ఎం పి హరిత**



డిజిటల్ బోధన పట్ల విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి హరిత పేర్కొన్నారు. అంతే కాకుండా హాజరు శాతం పెరిగిందని విద్యార్థులకు విద్యనందించడం కోసం ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణను అందించామన్నారు. సిలబస్ తో పాటుగా ఖాన్ అకాడమి వారి పాఠాలు కూడా బోధిస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ ఆధ్వర్యంలో మండలం!!లోని గండుగులపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ రిబ్బన్ కట్ చేసిన ప్రారంభించారు. గురువారం ఏర్పాటుచేసిన ఈ శిబిరానికి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే సులభంగా నయం చేయవచ్చునని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి



శిబిరాలు అత్యంత అవసరం అని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని బసవతారకం ఆసుపత్రి వైద్యులు సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమైన విషయం' అని అన్నారు. వైద్య బృందాన్ని అభినందించి, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను ప్రతి మండల కేంద్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి మూలం. బసవతారకం ఆసుపత్రి గ్రామీణ ప్రాంతాలకు చేరుకోవడం, అక్కడ సేవలందించడం నిజంగా ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. శిబిరంలో స్తన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి రోగాలకు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు అత్యాధునిక పరికరాలతో ఉచితంగా నిర్వహించారు. వైద్య నిపుణులు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య అవగాహన కల్పిస్తూ, "ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయవద్దని ప్రతి సంవత్సరం కనీసం ఒకసారి స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో శిబిరానికి తరలివచ్చి వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు పాల్గొన్నారు.






## అభివృద్ధికి నోచుకోని దమ్మపేట యువతలో పెరుగుతున్న అసంతృప్తి

దమ్మపేట రూరల్ అక్టోబర్ 30 (ప్రభాత వార్త :

వ్యవసాయపరంగా దమ్మపేట మండలం అభివృద్ధి జరిగినా పరిశ్రమలు లేక నిరుద్యోగ యువత పెరుగుతుంది. ఆనాడు జలగం వెంగళరావు అభివృద్ధికి ఫలాలు అందించారు. తరువాత కాలంలో పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా కొనసాగిన సమయంలో మండలంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారు. దమ్మపేట మండలం వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉంది ఇక్కడ యువత బిఈడి, బీటెక్, వంటి ఉన్నత విద్య అభ్యసించి అవకాశాలు లేక కుటుంబ పోషణ భారమై పామాయిల్ తోటలో గెలలు నరటానికి వెళుతున్న సందర్భాలు ఉన్నాయి. ఈ ప్రాంతానికి జిల్లా కేంద్రం దూరంగా ఉండటంతో యువత అవకాశాలను అందిపుచ్చుకోలేక పోతుంది. ప్రతి గ్రామానికి రహదారులు, వాటర్ ట్యాంకులు, గురుకుల పాఠశాల, కళాశాలలను తుమ్మల అభివృద్ధి చేశారు. పరిశ్రమలపై పాలకులు దృష్టి సారించలేదు. పరిశ్రమలు లేక నిరుద్యోగ యువత పెరిగిపోతుంది. తాము చదువుకున్న చదువుకి సరైన ఉద్యోగం లేక గ్రామ అభివృద్ధికై నడుం బిగిస్తుంది. అభివృద్ధి అంటే ఒక వ్యవసాయ రంగమే కాదు. పరిశ్రమల ఏర్పాటు కూడా అంతే ముఖ్యం. కాలానికి అనుగుణంగా మారిన విద్యా విధానంలో పోటీపడి ఉన్నత విద్యను అభ్యసించిన యువత ఎక్కువే. వారికి అనుగుణంగా పాలకులు ఉద్యోగ కల్పనపై దృష్టి సారించ లేదని చెప్పక తప్పదు.అభివృద్ధి అంటే పెరుగుదల, మెరుగుదల వంటి సానుకూల మార్పుల ప్రక్రియ మారుతున్న కాలానికి అనుగుణంగా యువతకు అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతోంది. యువతకు అవకాశాలు కల్పించాలంటే దమ్మపేట మండలంలో పరిశ్రమలు ఏర్పాటు కు తప్పనిసరి పరిస్థితులు నెలకొన్నాయి.స్కిల్ డెవలప్మెంట్ వంటి కోర్సులు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉంది.ఐటిఐ, పాలిటెక్నిక్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఏర్పాటు చేసి యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసి వారి అభివృద్ధికి చేయూత అందించాలి. స్కిల్ డెవలప్మెంట్ వంటి కోర్సుల ద్వారా యువత నైపుణ్యాలను, జ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో తగిన గుర్తింపు పొందుతుంది. కుటుంబంలో ఒకరు ఉద్యోగి అయితే ఆ కుటుంబం స్థితిగతులతో పాటు ఆర్థికంగా, సామాజికంగా సమాజంలో గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగ అవకాశాలు ద్వారా పేదరికం, తగ్గుతుంది. నేటి పాలకులు వ్యవసాయ రంగంతో పాటు పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ అందుబాటులోకి తీసుకురావాలని వాటి ద్వారానే మన ముందు తరం భవిష్యత్తు బాగుంటుందని అవకాశాల కోసం నిరుద్యోగ యువత ఎదురుచూస్తోంది.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

దమ్మపేట రూరల్ అక్టోబర్ 30 (ప్రభాతవార్త :

మండల పరిధిలోని నాగుపల్లి పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై



అవగాహన కార్యక్రమాన్ని దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి గురువారం నిర్వహించారు. నెలరోజులుగా చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు పట్ల ఆసక్తిని కనపరచాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని క్షేత్రస్థాయికి వెళ్ళి నివేదించాలి

### ఆత్మకమిటి చెర్మన్ సుంకవల్లి

అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):

తుఫాన్ ప్రభావంతో మండలంలో అనేక పంటలు దెబ్బతిన్నాయని దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రదేశానికి వెళ్ళి నివేదికలు తయారు చేయాలని ఆత్మకమిటి చైర్మన్ సుంకవల్లి వీరభద్రం పేర్కొన్నారు. గురువారం మండల వ్యవసాయ అధికారి శివరామ్‌ప్రసాద్ బదిలీ అవుతున్న నేపథ్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సుంకవల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు పనిచేసిన బదిలీ అవుతున్న శివరామ్‌ప్రసాద్ మంచిగా పనిచేసే వ్యక్తి కాబట్టి ఎక్కడ ఉన్న ఆయనను గౌరవంగా సాగనంపుతారని అన్నారు. ఇదిలా ఉండగా తుఫాన్ ప్రభావంతో మూడురోజులుగా వర్షాలు పడి ప్రస్తుతం తగ్గాయని వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఈ వర్షాలతో మండలంలో నష్టపోయిన పంటలను ఫీల్డ్ మీదకు వెళ్ళి గుర్తించి రైతులకు ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల సాధనకు ఉద్యమ బాట పట్టనున్న రిటైర్డ్ ఉద్యోగులు

**7న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా**

వైరా టౌన్ అక్టోబర్30 ప్రభాతవా

ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల సాధనకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు నవంబర్7వతేదీనహైదరాబాదు లో ఇందిరాపార్క్ వద్దనిరసనధర్నాకు పూనుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు గురువారం ఉదయం వైరా మండల సంఘ కార్యాలయమైన పెన్షనర్ భవన్ నందు మండల కమిటీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. మండల కమిటీ అధ్యక్షులుచల్లాకృష్ణారావుఅధ్యక్షతనఏర్పాటుచేసిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాచర్ల జయశంకర్, ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వరరావు, సహ అధ్యక్షులు ఎస్కే వలిజాన్ మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మార్చి 2024 తర్వాత రిటైర్మెంట్ పొందిన విశ్రాంతఉద్యోగులకున్యాయబద్ధంగా, చట్టపరంగాచెల్లించాల్సినఆర్థికప్రయోజనాలను ( రిటైర్మెంట్ బెనిఫిట్స్) నేటి వరకు ప్రభుత్వం విడుదల చేయలేదని, దాని కారణంగా ఎందరో విశ్రాంత ఉద్యోగులు ఆర్థికంగా మానసికంగా ఒత్తిడులు ఇబ్బందులు తట్టుకోలేక మరణించినవారు, ఇల్లువదిలి వెళ్ళిపోయినవారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగదు రహిత వైద్యం అమలుచేసి హెల్త్ కార్డులను వినియోగంలోకి తేవాలని, పెండింగ్లో ఉన్న మెడికల్ బిల్లుల నిధులను తక్షణమే విడుదల చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని, మూడేళ్లుగా మూలన పడి ఉన్న పిఆర్సి నివేదికను వెంటనే అమలు చేయాలని, 398 వేతనంతో నియామకం పొందిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని తదితర సమస్యల సాధనకై చలో హైదరాబాద్ నిరసన ధర్నా కార్యక్రమంలోఅధికసంఖ్యలోపాల్గొనాలనిఈసమావేశంఏకగ్రీవంగాతీర్మానించనైనది. ఈ సమావేశంలో మండల కమిటీ గౌరవ అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, గౌరవ సలహాదారులు టీవీ కృష్ణయ్య సూరి, మండల కమిటీ బాధ్యులు ఎన్ పెంటయ్య, సిహెచ్ఎస్ వి ప్రసాద్, జి సుబ్బయ్య, కే శారద, కే సరస్వతి, జీవీ కృష్ణారావు, ఎస్ ప్రసాద్, పి నరసింహారావు మరియు మండల కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు కే జగన్నాథరావు, ఎం వాసుదాసు, బి పంతులు, కొంగర నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## నూతన పిఆర్సి రిపోర్టును వెంటనే ప్రకటించాలి



కారేపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సీ కమిటీ నివేదికను వెంటనే ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చావ.రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి మండలంలో వివిధ పాఠశాలలను గురువారం సందర్శించిన చావ.రవి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం (డి.ఎ లను) వెంటనేప్రకటించాలన్నారు.,దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. ,ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులైన జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, టీఎస్జిఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఇఓ ,ఎంఈఓ పోస్టులను తక్షణమే ఖాళీలను భర్తీచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు, సింగరేణి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవి కృష్ణారావు భానోత్ మంగీలాల్ మండల కార్యదర్శి ఏటుకూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి..నామస్మరణతో మారు మ్రోగుతున్న పల్లెలు

ఏన్కూరు,అక్టోబర్ 30, ప్రభాత వార్త :

మాల ధారణం..నియమాల తోరణం..అంటూ అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వా మిని కొలిచే దీక్షలు..కఠిన..నియమ నిష్టలతో 41 రోజులపాటు మండల దీక్షలు చేసి తాము కాంతిమూర్తులుగా..ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకునే గొప్ప అవకాశం. మండలంలోని పల్లె పల్లెలలో అయ్యప్ప మాలదారులతో ప్రత్యేక సందడి నెలకొనడ ముతో పాటు..శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి నామస్మరణతో..శరణ ఘోషతో మా రు మ్రోగుతున్నాయి.శివునికి ప్రీతి పాత్రమైన కార్తీక మాసంలో కఠిన నియమ నిష్టల తో.. శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి వారి దీక్షలు చేపట్టడం..జన్మజన్మల పుణ్యఫల ముగా భావిస్తారు.శరీరాన్ని..మనసును..అదుపులో ఉంచుకొని సన్మార్గంలో పయ నింప చేసేది అయ్యప్ప స్వామి మండల దీక్ష. 41 రోజుల పాటు అయ్యప్పకు ఆత్మ నివేదన చేసుకుంటూ..నిత్యం శరణ ఘోష తో పూజా చేస్తారు.కార్తీక మాసాన్ని పుర స్కరించుకుని పలు గ్రామాలలో అయ్యప్ప స్వామి భక్తులు..మండల దీక్ష కోసం మా ల ధారణ మాల ధారణను ధరించారు.మాల ధారణ చేసిన స్వాములు ఆయా గ్రా మాలలో ఉన్న దేవాలయాల ప్రాంగణాలలో ప్రత్యేక పీఠాలను ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహిస్తున్నారు.ఆయా గ్రామాలలో మాల ధరించిన అయ్యప్ప స్వాము లు అంతా..నిత్యం వేకువ జామునే నిద్రలేచి కాల కృత్యాలు అనంతరం బ్రహ్మ ము హూర్తములో చన్నీటి



స్నానాన్ని ఆచరించి..నల్లని దుస్తులు ధరించి..విభూది చంద నం..కుంకుమతో అలంకరించుకొని సూర్యోదయం కాకముందే ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించుకుంటున్నారు.ఆయా దేవాలయాలలో మండల దీక్షలో భాగ ముగా..ఏర్పాటు చేసుకున్న అయ్యప్పస్వామి పీఠాల వద్ద గురుస్వాముల నేతృత్వ ములో అయ్యప్ప మాలదారులు ఈ పూజల్లో పాల్గొంటున్నారు.తొలిత శ్రీ కనిముల మహాగణపతి పూజా..గణపతి అష్టోత్తరం తో ప్రారంభమైన పూజా..సుబ్రమణ్యం స్వామి.. అయ్యప్ప స్వామి అష్టోత్తరాలతో పాటు.. అయ్యప్ప స్వామి శరణ ఘోష తో ముగిస్తున్నారు.అదే విధంగా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా మాల ధరించిన అయ్యప్ప భక్తులు కార్తీక మాసాన్ని పురస్కరించుకొని త మ తమ ఇండ్లలో మినీ పడి పూజలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. అరటి బొడ్డులతో..ప్రత్యేక మండపాలను తయారు చేసుకొని విగ్నేశ్వర స్వామి..సుబ్రమ ణ్యం స్వామి..అయ్యప్ప స్వామి గోపురములు ఏర్పాటు చేసి 18 మెట్ల ను ఏర్పాటు చేసి..వాటిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించడంతో పాటు దీదిప్యోమానంగా విద్యుత్ దీపాలను అలంకరిస్తున్నారు.ఇలా అలంకరించిన మినీ పడి పూజా మండ పాలు ఎదుట అయ్యప్పస్వాములు భజనలు చేస్తూ తమ భక్తి భావాన్ని చాటుకుం టున్నారు.మాలదారులు పడిపూజ వద్ద పాడుతున్న అయ్యప్ప స్వామి పాటలు..అ య్యప్ప భక్తులను ఒళ్లు పులకరింపజేస్తున్నాయి.మండలంలోని తూతక్క లింగన్నపే ట..కేసుపల్లి.. రేపల్లెవాడ.. తిమ్మారావుపేట..జన్నారం.. ఏనుకూరు గ్రామాలలో ఉన్న ఆలయాల వద్ద అయ్యప్ప మాలదారులు ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసుకొని సుమారు 500 మంది పైగా అయ్యప్ప స్వాములు ఈ పూజా కార్యక్రమాలలో పాలు గోంటున్నారు. అయ్యప్ప మాలదారులతో పల్లెల్లో ప్రత్యేక సందడి నెలకొనడంతో పా టు అయ్యప్ప నామస్మరణ..శరణ ఘోషతో పల్లెలన్నీ మారు మ్రోగుతున్నాయి.కార్తీ క మాసాన్ని పురస్కరించుకొని అయ్యప్ప మాలదారులకు.. మాలవేసుకోలేని అయ్య ప్ప భక్తులు అన్నదాన..అల్పాహార కార్యక్రమాలను సైతం విరివిరిగా నిర్వహిస్తున్నా రు.రోజులో ఒక్కసారి బిక్ష..మరోసారి అల్పాహారం..మూడుసార్లు చన్నీటి స్నానం..క టిక నేలపై నిద్రించాలనే కఠిన నియమాల తోరణమే శ్రీ శబరిమల ఈ అయ్యప్ప దీక్ష. ప్రతి ఒక్కరిని స్వామి అని పిలవడం..ప్రతి ఒక్క మాలధారుడీ జీవనశైలిని మార్చి వేస్తుందని శక్తి రూపుడైన అయ్యప్ప దీక్షను ఆచరిస్తారు.

## మూల పోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ

ఏన్కూరు,అక్టోబర్ 30, ప్రభాత వార్త :

మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్న త పాఠశాలను వైరా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి (ఏటీడీఓ) పి.రమేష్, పూ ర్వ వైరా ఏటిడిఓ యస్.రాధా ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల..ఉపాధ్యాయు ల హాజరు శాతాన్ని వారు పరిశీలించారు సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను పరిశీలిం చారు.మధ్యాహ్న భోజనం వండుతున్న తీరును..పాఠశాల పరిసరాలను వారు పరి శీలించారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్యము..చదువు అ త్యంత ప్రాధాన్య మైనవని వారు అన్నారు.అదే విధంగా పాఠశాల వసతులు..భోజ నం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావద్దని వారు ఆదేశిం చారు.విధిగా మెనూ ప్రకారం పాటించాలని ఆదేశించారు. పాఠశాలలోని వసతులు..విద్యార్థుల ఆ హార మెనూ..వంటగదిని స్వయముగా పరిశీలించారు.విద్యార్థులకు మధ్యాహ్న భో జన సమయంలో విద్యార్థులు భోజనాలను పరిశీలించి..మెనూ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నారా లేదా అని వి ద్యార్థులను ప్రశ్నించారు. చదువుపై దృష్టి సారించాలని..జీవితంలో ఉన్నత స్థాయి లో ఉండే విధంగా ఒక లక్ష్యాన్ని నిర్ధారించుకొని నిరంతరం సాధన చేయాలని కోరా రు.పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలపై వారి విద్యార్థులతో మాట్లాడి సం తృప్తి వ్యక్తం చేశారు.రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని వారు ఆదేశిం చారు.విద్యార్థుల నుంచి భోజన నాణ్యత పై ఫీడ్ బ్యాక్ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పాఠశాలలో స్టోర్ రూమ్ లో నిల్వ చేసిన ని త్యవసర సరుకులను..స్టాక్ రికార్డులను..పాఠశాల రికార్డులను వారు పరిశీలించా రు.ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి..ఉపాధ్యాయుల సమయపాలన పాటిం చాలని తెలిపారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాల ని..విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.అన న్తరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ..గిరిజన విద్యాభివృద్ధి కోసం అందరు పాటుపడాలని కోరారు.గత సంవ త్సరం పదో తరగతి పరీక్ష ఫలితాలలో నూరు శాతం ఫలితాలు విద్యార్థులు సాధిం చడంతో.. ప్రత్యేకంగా ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.గత సంవత్సరము మాదిరిగా ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు కూడా పదో తరగతి పరీక్ష ఫలితా లలో నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని వా రు కోరారు.విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు వా రు సూచించారు.

# తుఫాన్ బాధిత రైతులకు భరోసా ఇవ్వాలి

**నష్టంపై స్పందించని కేంద్ర, రాష్ట్రాలు రూ.50వేలు పరిహారం అందించాలి రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

కారేపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త :

మొంథా తుఫాన్ తో చేతికి వచ్చిన పంట తుడిచిపెట్టకపోయిందని, తుఫాన్ బాధిత రైతులకు కేంద్ర, రాష్ట్రాలు భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో పంటలను జాన్‌వెస్లీ నాయకత్వంలో సీపీఐ(ఎం) బృందం పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ తెలంగాణలో 10 జిల్లాలో తుఫాన్‌తో పంటలు తీవ్ర నష్టపోయాయన్నారు. తుఫాన్‌తో వీచిన గాలులు, వర్షానికి పంట పొలాలు నీటిలో మునగటం, నేలవారటం జరిగిందన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వచ్చిన పత్తి పంట



చేతి కందిన దశలో చేనులోనే వర్షానికి పత్తి తడిసి ముద్దైందన్నారు. రాష్ట్రంలో 30 వేల ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లిందన్నారు. తుఫాన్‌తో రైతులు అతులాకుతలం అవుతున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు నేటికి స్పందించక పోవటంతో విచారకరమన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పంట నష్టంపై విచారించి కేంద్రానికి నివేధిక పంపాలన్నారు. కేంద్రం ప్రభుత్వం రైతుల విషయంలో తాత్సర్యం చేయకుండా వెంటనే ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇచ్చేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి తడిసి పంటలను మార్కెట్ రేటు ప్రకారం



కొనుగోలు చేసి రైతు మనోధ్యైర్యం చెడకుండా చూడాలన్నారు. తుఫాన్ నష్టంపై సరిగా స్పందించకుంటే బాధితులతోపాటు , రైతులను సమీకరించి అందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బాస్, రమావత్ శ్రీరాంనాయక్, సైకిలాబ్‌బాబు, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు రమణ, నవీన్‌రెడ్డి, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కరకపల్లి రాయమల్లు, రావూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే..

సత్తుపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త:



మండల పరిధిలోనిబుగ్గపాడు కాంగ్రెస్ నాయకులు కిసర రాంబాబు తండ్రి కిసరి శంకరం గురువారం మృతి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయనందు భుగ్గపాడు లోని ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి ఎమ్మెల్యేనివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.హైదరాబాద్ జుబ్లీహిల్స్ ఎలక్షన్స్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం లో వున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ రాంబాబు తండ్రి మృతి చెందిన సమాచారం తెలుసుకొని ఫోన్ ద్వారా కిసర రాంబాబుని పరామర్శించటం జరిగింది...

## విజిలెన్స్ మన అందరి సంయుక్త బాధ్యత...

- సత్తుపల్లి ఆర్టీసీలో విజిలెన్స్ వారోత్సవం..
- డిపో మేనేజర్ ఊటుకూరి సునీత..

సత్తుపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త:



విజిలెన్స్ అనేది మన అందరి సంయుక్త బాధ్యత అని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఊటుకూరి .సునీత అన్నారు. ఆర్టీసీ విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి ఆదేశానుసారం గురువారం సత్తుపల్లి బస్టాండ్ నందు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజిలెన్స్ అవగాహనవారము సందర్భంగా ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులందరూ కలిసి విజిలెన్స్ అనే ధర్మాన్ని నిలబెట్టదామని ఈసందర్భంగా ఉద్యోగులకు సూచించారు. ఈనెల 27వ తేదీ నుండి నవంబర్ రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారము జరుగుతుందని ప్రతి ఒక్కరూ విజిలెన్స్ మనందరి బాధ్యతగా గుర్తెరిగి నడుచుకోవాలని అన్నారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ఉద్యోగులకు సూచించారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో డి ఎం తో పాటు అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితీ, సత్తుపల్లి డిపో ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్స్, గ్యారేజీ సిబ్బంది, ఏడీసీలు, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రూ.25 లక్షలు చెక్కులు అందించిన ఎమ్మెల్యే..

సత్తుపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో గురువారంవేంసూరు మండలం కు చెందిన 25 మంది మహిళలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు వివాహం చేసుకున్న మహిళలకు గిరిజనులకు ఎనిమిది, ఎస్సీలకు 14, బీసీలకు మూడు ,చొప్పున మొత్తం 25 మందిమహిళకు క్యాంప్ కార్యాలయం లో రూ 25,లక్షల2,900 లు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని ఈ ప్రభుత్వాన్ని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఆమె మహిళను కోరారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వెల్ది జగన్మోహన్రావు, ఫైజుద్దీన్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కంపెనీలో ఎంపకైనా వారికి ఉద్యోగ పత్రాలు అందించిన ఎమ్మెల్యే...

సత్తుపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఇటీవల వివిధ కంపెనీలు ఇంటర్వ్యూ చేసిన వారిని ఎంపిక చేయగా అట్టివారికి ఉద్యోగ నియామక పత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్ గురువారం అందజేశారు. ఈనెల 26వ తారీఖున మెట్ట ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ లో నిరుద్యోగులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాకు వచ్చిన 80 కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేయగా ఆనాడు నియామక పత్రాలు పొందని వారికి గురువారం ఎమ్మెల్యే స్వయంగా అందజేసి వారికి అభినందనలు తెలిపారు. మంచిగా ఉద్యోగం చేసుకొని ఆయా కంపెనీలకు పేరు తీసుకొచ్చి తల్లిదండ్రులని మంచిగా చూసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ నూతనంగా ఉద్యోగంలో ఎంపికైన యువతి యువకులను కోరారు. సింగరేణి సౌజన్యంతో, టాస్క్ సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాలో వివిధ కంపెనీలలో ఉద్యోగం పొందిన నిరుద్యోగ యువతీ యువకులు ఎమ్మెల్యే దంపతులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## యాచకునికి మర్యాదలు చేసిన మధుబాబు బృందం...

సత్తుపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త :



ఏ తల్లి కన్నబిడ్డో ఊరు వాడ తెలియదు మండల పరిధిలోని గంగారం గ్రామంలో భిక్షం ఎత్తుకుంటూ యాచక కునిగా బతుకుతున్న ఓ బిచ్చగాడిని గ్రామ అభివృద్ధి దాత మండల యువ కాంగ్రెస్ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) బృందం మానవతా దృక్పథంతో చేరదీసి సకల మర్యాదలు చేయటం పలువురు బృందాన్ని అభినందించారు. మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మండల యువ కాంగ్రెస్ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి, అనుచరులు గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురుని మెప్పు పొందుతూ వస్తున్నారు. దీనిలో భాగంగా దాసరి మధుమోహన్ రెడ్డి ముఖ్య అనుచరుడు కావేటి అప్పారావు జన్మదిన సందర్భంగా ఆయన సన్నిహితులు కోలగట్ల చెన్నకేశవరావు, ఎస్కె సుభాని, కలపగిరి పోలయ్య ,బండారి జగదీష్ ,మహాదేవ వినోదు, సోయం వెంకటేశ్వరరావులు మానవతా దృక్పథంతో మతిస్థిమితం లేని యాచకుడు నీ చేరదీసి అతనకు స్నాన సంధ్యాలు చేయించి ,కొత్త బట్టలు తీసుకొచ్చి మామూలు వ్యక్తి లాగా తయారు చేశారు. గంగారం సెంటర్లో గత కొన్ని రోజులుగా బిచ్చగాడుల తిరుగుతూ జీవిస్తున్న వ్యక్తిని చేరదీసి మామూలు వ్యక్తుల లాగా తయారుచేసిన దాసరి మధుమోహన్ రెడ్డి బృందానికి గ్రామస్తులు అభినందించారు.




## సత్తుపల్లి జెవిఆర్ ఓసిలో ఎఐటియుసి గేట్ మీటింగ్..

- కార్మికుల సమస్యల పరిష్కరించాలి
- ప్రధాన కార్యదర్శి రాజకుమార్...

సత్తుపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త :



సత్తుపల్లి జెవిఆర్ ఓసి లో గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో గురువారంగేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశం లో ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల ఆర్డర్ల వెంటనే జారీ చేయాలని కోరారు. అదేవిధంగా మెడికల్ బోర్డు పెట్టకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుంది అని మండిపడ్డారు,అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని సి ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యంపై మండిపడ్డారు.,అదేవిధంగా సింగరేణి కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేర్చి ప్రతి కార్మికుడికి 200వందల గజలస్థలం తో పాటు 30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన దగ్గరనుండి కార్మికుల పక్షాన నిలబడి అనేక కార్మికుల సమస్యలు పరిష్కరించడం జరిగిందని రానున్నరోజుల్లో కూడా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కిష్టారం పిఒ నరసింహారావు ఏజిఎంగా ప్రమోషన్ వచ్చినందుకు ఆయనను ఎఐటియుసి ఆధ్వర్యం లో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై వి రావు, సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులుదారభీమయ్య,సూర్యప్రకాష్,నరసింహారావు ,మహేష్,భరణి,కిషోర్,నాగేశ్వరరావు,మురళి, మహేందర్, దాసు, రవి, అన్ని కమిటీ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన అదనపు కలెక్టర్

కల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:



కల్లూరు మార్కెట్ యార్డులో, పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను, ప్యాడిడ్రైర్ ను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డి సి ఓ శ్రీలక్ష్మి, సివిల్ సప్లై డీటీ, ఎమ్మార్వో పులి సాంబశివుడు ఏవో రూప, సొసైటీ సీఈవో బీరవల్లి శ్రీనివాసరావు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, పసుమర్తి చంద్రరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఆళ్లకుంట నరసింహారావు, కాంట్రాక్టర్ అనివి రెడ్డి, మొదలగువారు పాల్గొన్నారు.

# కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, పలువురు మండల అధికారులు

**రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు**

**వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

*నేలకొండపల్లి, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):*
జోరుగా కురుస్తున్న వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. గురువారం సుర్దేపల్లి, కొత్తకొత్తూరు గ్రామాలలో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. పంటలు దెబ్బతిన్న రైతులకు ఆయన భరోసా కల్పించారు.



ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ తుఫాన్ వలన దెబ్బతిన్న పంటల విషయంను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. మంత్రి ఆదేశాల మేరకు దెబ్బతిన్న పంటలను అధికారులతో కలిసి పరిశీలించినట్లు ఆయన చెప్పారు. రైతులు ఆధైర్యపడొద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల వ్యవసాయాధికారి యం.రాధ,మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, సర్దేపల్లి గ్రామ రైతులు గరిడేపల్లి రామారావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, పచ్చిపాల రవి, షేక్ లాల్ బాబా, గడిపూడి రంగారావు, కాకాని లక్ష్మయ్య, కాకర్ల హనుమంతరావు, బలుసు హనుమంతరావు, పచ్చిపాల వెంకయ్య, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యర్రయ్య వెల్లడి**

*నేలకొండపల్లి, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):*
జోరుగా కురుస్తున్న వర్షాలు, వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, స్థానిక ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు. గురువారం సుర్దేపల్లి పాలారాం వాగు ఉధృతిని వారు పరిశీలించారు. ఈ వరదల వలన సూర్యాపేట ఖమ్మం జిల్లాల మధ్యన ప్రజల రాకపోకలకు తాత్కాలికంగా కట్టడి చేయాలని, కంచె ఏర్పాటు చేయాలని వారు ఆదేశించారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు తెలుసుకుని ప్రజలను అప్రమతం చేయాలని వారు చెప్పారు. అవసరమైతే ఏటి పరివాహక ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని వారు ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఏడీఏ సతీష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, గ్రామస్తులు గరిడేపల్లి రామారావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, పచ్చిపాల రవి, షేక్ లాల్ బాబా, గడిపూడి రంగారావు, కాకాని లక్ష్మయ్య, కాకర్ల హనుమంతరావు, బలుసు హనుమంతరావు, పచ్చిపాల వెంకయ్య, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్**

*నేలకొండపల్లి, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):*
మొంథా తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం నేలకొండపల్లి మండల బిజేపి కమిటీ



ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా నాయకులతో పాటు బిజేపి మండల నాయకుల ప్రతినిధి బృందం మండలం లోని వివిధ గ్రామాలలో పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో పంట పొలాలు దెబ్బతిన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం రైతులను తక్షణం ఆదుకోవాలని ఆయన కోరారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ భీమా పధకం అమలు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కళ్యాణం నాగేశ్వరరావు, మండల బిజేపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, మండల నాయకులు సయ్యద్ మోహిసుద్దీన్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, కాశంగి వెంకటేశ్వర్లు బానోత్ శ్రీనివాసరావు, గద్దం వెంకటేశ్వర్లు, పుట్టా సత్యనారాయణ, రాపల్లి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## నీటమునిగిన పంటపొలాలు పరిశీలించిన అధికారులు

*కూసుమంచి, అక్టోబర్ 30 (ప్రభాతవార్త) :*
మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో నీటమునిగిన వరిపొలాలను, గాలికి కిందవాలిన పొలాలను మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని ఈశ్వరమాధారం, రాజుపేట, మల్లేపల్లి తదితర గ్రామాలలో దెబ్బతిన్న వరిపొలాలను రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కిందవాలినట్లైతే వెంటనే మడులలో నీళ్లు తీసివేయాలన్నారు. గింజ తయారై కోతకు వచ్చిన పొలం అయితే లీటరు



నీటికి 50గ్రాముల చొప్పున ఉప్పు కలిపి ఆ ద్రావణాన్ని పంటపై పిచికారీ చేయాలన్నారు. అప్పుడు గింజలు నీటిలో తడిసి ఉంటే మొలకలు రావలని సూచించారు. ఈ విధంగా రైతులు పాటిస్తే కొంతవరకు నష్టాన్ని అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వంశీ, సౌమ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యాన పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి...నీట మునిగిన మిరప, కూరగాయల తోటలో నీళ్ల బయటికి తీసివేయాలని పాలేరు డివిజన్ ఉద్యానవన అధికారిణి అపర్ణ రైతులకు సూచించారు. అలాగే నీట మునగడం వలన ఎటువంటి శిలీంద్రాల వలన వేరు కుళ్ళు రాకుండా మిరప మొక్కల పాదులను కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రాములు లీటర్ నీటికి కలిపి తడుపుకోవాలని కోరారు. అలాగే 19:19:19 లేదా ఫార్ములా4 ను 5 గ్రాములు, లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఇలా చేయడం వలన నీట మునిగిన మిరప, కూరగాయల పంటలను రక్షి ంచుకోవచ్చునని రైతులకు సూచించారు.






# ఎస్సీ బాలుర హాస్టల్ పక్కనే ఉన్న మద్యం దుకాణం తొలగించాలని వినతి.

**బిఎస్పీ పాలేరు అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్.**

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 30(ప్రభాత వార్త)*
తిరుమలాయపాలెం మండలకేంద్రంలో ఎస్సీ బాలుర హాస్టల్ పక్కనే ఉన్న మద్యం దుకాణం తొలగించాలని బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్,ఎంపిడిఓ లకు వారి కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిఎస్పీ పాలేరు అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ మాట్లాడుతూ, మండల కేంద్రంలో ఎస్సీ బాలుర హాస్టల్ పక్కనే ఉన్న మద్యం దుకాణాన్ని అక్కడినుండి తొలగించి వేరేచోటుకు పర్చాలని,హాస్టల్



పక్కనే మద్యం దుకాణం ఉండటం వల్ల విద్యార్థుల దృష్టి చెడు అలవాట్ల వైపు మళ్ళుతుందని,ప్రశాంతమైన వాతావరణంలో చదువుకొని ప్రయోజకులు కౌతారనే వారి తల్లి, తండ్రుల ఆశలు మొదటి దశలోనే చెరిగిపోయాయని వారన్నారు. అలాగే హాస్టల్ లో ఉండే విద్యార్థులు మద్యం దుకాణం పక్కనే ఉన్న దారినుండి హాస్టల్ కు వెళ్ళాలంటే మద్యం సేవించిన మందుబాదులు చేసే అల్లర్లను చూసి వారు భయాందోళనకు గురవుతున్నారని వారు తెలిపారు.అంతేకాకుండా సామాజిక ఆరోగ్య కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది అదే దారినుండి వెళ్ళవలసి వస్తుందని,మద్యం సేవించడాని వచ్చిన కొందరి మందుబాబుల ద్వారా వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రజావాణి ద్వారా ఎక్సేంజ్ అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసిన వారు స్పందించలేదని తెలిపారు.ఇప్పటికైనా నూతనంగా టెండర్ దక్కించుకున్న వారు ఏర్పాటు చేయబోయే మద్యం దుకాణం ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ వారి నియమ నిబంధనలను అనుసరించి, బడులకు, గుడులకు ప్రభుత్వ కార్యాలయాలకు అలాగే , ప్రజల సౌకర్యార్థం దూరంగా నూతన మద్యం దుకాణం ఏర్పాటు చేయాలని,అలాగే గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అధికారిక పత్రాలు జారి చేయవద్దని రమేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మట్టే నాగేశ్వరావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన పత్తిని పరిశీలించిన అధికారులు

*నేలకొండపల్లి, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):*
నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులు ఆరబెట్టిన పత్తి ని గురువారం వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్ కు తీసుకొచ్చిన పత్తి తడవటంను వారు గమనించి పరిశీలించారు. పత్తి తేమ శాతంను పరిశీలించగా దాదాపు 50 శాతం వచ్చింది. రైతులకు పత్తి తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని తేమ శాతం వచ్చేలా చూసుకోవాలని అధికారులు సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న తేమ శాతం పరికరంను రైతులు సద్వినియోగాంము చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి యం.రాధ. ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో ప్రజలను ఆదుకోవాలి : సీఎం రేవంత్‌రెడ్డి

**తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు**

**తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**

**మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు**

**24 గంటలు అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**





**ఖమ్మం, అక్టోబర్ 30, ప్రభాత వార్త :**
మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం, ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. పంట కోతల సమయంలో ఇలాంటి తుఫాన్ రావడం దురదృష్టకరమని, రైతులకు మొంథా తుఫాన్ తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు చేయాలని, ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేయాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు. డిజాస్టర్‌మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. తుఫాన్ కారణంగా విద్యుత్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు డిస్కం అధికారులు తీసుకోవాలని, తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 33/11 కేవి సబ్ స్టేషన్, 33 కేవి, 11 కేవి లైన్లను ఇప్పటికే 75 శాతం వరకు మరమ్మత్తు చేసి సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్లు అందుబాటులో ఉన్న నిధులు వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అధికంగా అందుబాటులో పెట్టాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మొంథా తుఫాన్ వల్ల అంచనాల కంటే రెట్టింపు వర్షాలు పడ్డాయని, రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్ళి పంట నష్టం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యం ఈ రోజే వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..లో లెవల్ కల్వర్ట్ దగ్గర పోలీసు భద్రత ఏర్పాటు చేసి ప్రయాణాలు అడ్డుకోవాలని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తు న్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ.. మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుఫాన్ కారణంగా వచ్చిన భారీ ఆస్తి నష్టం నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సిపిఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ లక్ష్యాలను సమయం స్పూర్తితో సాధించాలి

**సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



విద్యార్థినీలు తమ లక్ష్యాలను సమయస్ఫూర్తితో సాధించాలి అని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట సూచించారు. బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని స్థానిక మైనారిటీ బాలికల పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గీతా జ్యోతి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. తరగతి గదులను కోసతిగృహం సిక్రు వంటగది లైబ్రరీ సైన్స్ ల్యాబ్ ఆర్ట్ రూమ్ వాష్రూమ్స్ ప్రొవిషన్ గది వంటి ప్రతి వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు వడ్డించే భోజన మెనూ ఆహార నాణ్యతను పరిశీలించారు వంటగది పరిశుభ్రతను పరిశీలించి వంట సిబ్బందిని అభినందించారు. అనంతరం విద్యార్థినీలతో ముఖాముఖి మాట్లాడారు విద్యార్థులలోని చదువు, విషయపరిజ్ఞానాన్ని ,సాంకేతిక అవగాహనను, ఆంగ్లభాషపై పట్టును, సామాజిక చైతన్యం వాటిని వారితో చర్చించి సంతృప్తి చెందారు . విద్యార్థులకు అవసరమైన మరిన్ని లైబ్రరీ పుస్తకాలు విషయపరిజ్ఞాన అభివృద్ధికి ప్రొజెక్టర్‌ను అందజేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలోని విద్యార్థుల క్రమశిక్షణను, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను, ఉపాధ్యాయనీల నిబద్ధతను గమనించి పాఠశాల ప్రిన్సిపాల్ గీత జ్యోతి ను అభినందించారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

**డీఎస్పీ అబ్దుల్ రహమాన్**

**రుద్రంపూర్, అక్టోబర్30 ప్రభాతవార్త:**
మాదకద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని, ఈ చీడపురుగును కూకటి వేళ్ళతో పెకిలించాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చైతన్య కార్యక్రమాన్ని గురువారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి .ప్రతాప్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... యువత గంజాయికి బానిసలుగా మారి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నా రు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూర్యనారాయణ, కళాశాల సిబ్బంది, కానిస్టేబుల్స్ రమేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ టీచర్‌పై చర్యలు శూన్యం..!

**ఎంఈఓ విచారణలో వెలుగులోకి వచ్చిన నిజాలు**

**వైరా టౌన్, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):**
ఈ నెల 16న "పేరుకే గవర్నమెంట్ టీచర్..?" అనే శీర్షికతో వార్తాపత్రికలో ప్రచురితమైన కథనం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. వార్త వెలువడిన తరువాత మండల విద్యాధికారి (ఎంఈఓ) కొత్తపల్లి వెంకటేశ్వరరావు స్వయంగా విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించారు. ఎంఈఓ వెల్లడించిన వివరాల ప్రకారం మండలంలోని కొండగూడెం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించిన ఒక మహిళా ఉపాధ్యాయురాలు పాఠశాల సమయంలో ఫోన్‌లో తరచుగా మాట్లాడటం నిజమని ప్రధానోపాధ్యాయులు ,తోటి ఉపాధ్యాయుల వాంగ్మూలాల ద్వారా నిర్ధారితమైంది. ప్రస్తుతం ఆ ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్ మీద వైరాలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

## ఫర్నిచర్ అసిస్టెంట్ మూడు నెలల రెసిడెన్షియల్ ట్రైనింగ్

**జిల్లా యువతకు జిల్లా కలెక్టర్ పిలుపు**

**నవంబర్ 6న కలెక్టరేట్‌లో డ్రాయింగ్‌పై టెస్ట్**

**కొత్తగూడెం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**
ఫర్నిచర్ అసిస్టెంట్ మూడు నెలల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం జిల్లా యువతకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. దీనికి గాను నవంబర్ 6న కలెక్టరేట్‌లో డ్రాయింగ్‌పై టెస్ట్ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువత ఫర్నిచర్ ప్రొడక్షన్,



ఇన్‌స్టలేషన్ మరియు మెషిన్ ఆపరేషన్ రంగాల్లో నైపుణ్యం సాధించి స్థిరమైన ఉద్యోగ అవకాశాలు పొందగలరని ఆయన చెప్పారు. జిల్లాలో ఇప్పటికే మొదటి విడతలో 8 మంది గిరిజన యువత ఎన్ఎస్టీఐ – ఎఫ్ఎఫ్ఎస్సి , హైదరాబాద్‌లో శిక్షణ పూర్తి చేశారని, వారు రూ. 15,000 వేతనంతో అప్రెంటిస్‌గా ఉన్నారని తెలిపారు.ఇప్పుడు ఈ కార్యక్రమం ద్వారా రెండవ విడతకు 20 మంది అభ్యర్థులు ఎంపిక చేయబడనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒక బ్యాచ్ తరువాత మరో బ్యాచ్‌కు శిక్షణ ఇవ్వనున్నట్లు కూడా తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 5 లోపు ఈ క్రింది గూగుల్ ఫారం ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. డ్రాయింగ్‌పై టెస్ట్ నవంబర్ 6, 2025 న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించబడుతుందని, ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ నవంబర్ 15, 2025 నుండి హైదరాబాద్‌లో ప్రారంభమవుతుందని తెలిపారు. .. అభ్యర్థుల అర్హతలు.. కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత. 18 35 సంవత్సరాల వయస్సు. డ్రాయింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణత. ఆధార్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు తప్పనిసరి. ఆధార్ మరియు బ్యాంక్ అకౌంట్‌లు అభ్యర్థి మొబైల్ నంబర్‌తో లింక్ అయి ఉండాలి.

శిక్షణ పూర్తయిన తర్వాత నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ వివరించారు. రిజిస్ట్రేషన్, వసతి, భోజనం ఏర్పాటు చేస్తారని, రిజిస్ట్రేషన్ ఫీజు జిల్లా యంత్రాంగం తరపున అందించనుండగా, అభిమన్య ఇంటీరియో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ వర్మ సిఎస్ఆర్ పథకం కింద అభ్యర్థుల కోసం హైదరాబాద్‌లో వసతి, భోజన సదుపాయం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. మరిన్ని వివరాలకు 79958 06182, 77994 70817 కు సంప్రదించాలని చెప్పారు.

# దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించాలి.



వైరా రూరల్ అక్టోబర్ 30 ప్రభాతవా

తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలకు వైరా మండలంలో పరిధిలో పండించిన ప్రతి వరి, మిరప పంటలకు అపార నష్టం జరిగిరైతులుతీవ్రంగానష్టపోయారనిఖ రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు డివిజన్ నాయకులు తోట నాగేశ్వరావు ప్రభుత్వాన్ని కోరారు. వైరారూరల్ మండల సిపిఎం పార్టీ బృందం మండలంలో వివిధ గ్రామాలను సందర్శించి తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పెసర మినుము ప్రతి పంటలకు నష్టం జరిగిందని అన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా, ఇప్పటికే వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు, తుఫాన్ వల్ల పంటలకు మరింత నష్టం వాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అధిక పెట్టుబడులు పెట్టిన రైతులు పంటలు చేతికొచ్చే సమయానికి తుఫాను వల్ల పంటలు నీటి పాలు అయ్యేసరికి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని అన్నారు. ఇట్టి పరిస్థితుల వల్ల ఓలుకోని స్థితికి నెట్టవేయబడ్డారని ఆవేదన వెలబుచ్చారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులను పంపించి నష్టం జరిగిన పంటలను పరిశీలించి నష్ట పరిహారం రైతులకు అందించాలనివారుప్రభుత్వాన్నికోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతులను సమీకరించినష్టపరిహారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఉద్యమించాల్సి వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బృందంలో వైరా రూరల్ మండల కమిటీ సభ్యులు కిలారు శ్రీనివాసరావు, చిత్తూరు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, రైతు నాయకులు ఆళ్ల శ్రీనివాసరావు, కంచర్ల సురేష్, సాధినేని వెంకటేశ్వరరావు, బి మురళి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కుటుంబానికి యూనియన్ బియ్యం వితరణ



కారేపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త:

కారేపల్లిలో ఇటివల అనారోగ్యంతో మృతి చెందిన మసీద్ బజార్ హమాలీ కసగాని రామారావు కుటుంబానికి హమాలీ వర్కర్స్ యూనియన్గురువారం బియ్యం వితరణ చేసింది. హమాలి కసగాని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసిన కారేపల్లి స్టేషన్ బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామారావు కుటుంబసభ్యులను పరామర్శిం 50 కేజీల బియ్యంను అందజేశారు. హమాలీల హక్కులో పోరాటంలో ముందుండే రామారావు మృతి చెందటం విచారకమని హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆరెల్లి శ్రీరాములు అన్నారు. హమాలీలకు సంక్షేమానికి సమగ్రచట్టం కావాలని సీఐటీయు పోరాటాలు చేస్తుందని దాని ద్వారా హమాలీ కుటుంబాలకు రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయుడు, తిరపయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమనాయకులకు పురిగడ్డ ఉసిరికాయలపల్లి

## జమిలిసంస్మరణ సభలో తమ్మినేని, జాన్వెస్లీ

కారేపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త :

ఉద్యమ నాయకులను అందించిన పురిగడ్డ, భూపోరాటాల ఉద్యమగడ్డ ఉసిరికాయలపల్లిఅని సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇటివల మృతి చెందిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాతృమూర్తి జమిలి సంస్మరణ సభ గురువారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీ లాల్ అధ్యక్షత నిర్వహించారు.. ఈసభలో తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీలు పాల్గని జమిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల ఆర్పించారు. ఈసందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి ప్రాంతంలో సీపీఐ(ఎం) నెరిపిన భూ పోరాటం ద్వారా భూస్వామి పర్సా కృష్ణారావు కు చెందిన 6 వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఉందన్నారు. తర్వాత పోరాటాల పరిణామంలో భూస్వాములే దిగివచ్చి ఉదార స్వభావం చూపారన్నారు. ఎంతో చరిత్ర ఉన్న ఉసిరికాయలపల్లి నుండి మూడ్ శోభన్ లాంటి నాయకత్వం వచ్చిందన్నారు. నిరుపేద కుటుంబమైనా తమ కుమారులు ఉన్నతంగా ఎదగాలని సమాజానికి సేవ చేయాలని జమిలి





తపించడం గొప్ప విషయమన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ మూడు శోభన్ లాంటి పోరాట వీరుడికి జన్మనిచ్చిన తల్లి మూడు జమ్లి అని, ఆమె స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలోకి తమ వారసులను పంపించాలని కోరారు. అంతకుముందు జమిలి కుటుంబ సభ్యులు మూడ్ శోభన్, మోహన్, రవి, కుమార్తె లలిత, అల్లు బాలును సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎండి అబ్బాస్, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరావు, మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, స్కైలాబ్ బాబు, శ్రీరాం నాయక్, అన్నవరపు కనకయ్య, మాచర్ల భారతి, బండి రమేష్, ఎస్టీఎఫ్ జాతీయ కన్వీనర్ చావా రవి, పిట్టల రవి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం ,బంతు రాంబాబు, మాదినేని రమేష్, ఎర్రా శ్రీనివాసరావు, రేపాకుల శ్రీనివాస్, కొలగాని బ్రహ్మాచారి, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు, మెరుగు రమణ, ఎస్ఏ నబి, నవీన్ రెడ్డి, బషీర్, భూక్య రమేష్, మండల కార్యదర్శి కె.నరేంద్ర, వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ డి. వెంకటేశ్వర్లు, కోటమైసమ్మ దేవస్థానం చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు తేజ్యానాయక్, కాంగ్రెస్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు దేవ్లా నాయక్, టీటీటీఎఫ్ రాష్ట్ర అద్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టీడీపీ మండల అధ్యక్షులు పోలూరి రామారావు, నాయకులు కేసగాని రామ్మూర్తి, కేలోత్ రవి, ఆర్.మంగయ్య, కేసగాని ఉపేదర్, చందర్, సైదులు, కరపల్లి రాయమల్లు, ముక్కా సీతారాములు, కిరణ్, క్రిష్ణ, రమేష్, సురేష్, గోపాల్, అబ్బాస్ తదితరులు పాల్గని నివాళులు అర్పించారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమే.

ఏన్కూరు,అక్టోబర్ 30, ప్రభాతవార్త



:ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని కార్యాలయం సూపరిడెంట్ కృష్ణ అ న్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తున్న తోట బుచ్చయ్యను కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. బుచ్చ య్య కేసుపల్లి.. లచ్చగూడెం..పాఠశాలలో పనిచేస్తూ ప్రమోషన్ పై మండల పరిషత్ కార్యాలయానికి ఆఫీస్ సబర్నెట్ గా వచ్చారు. తోట బుచ్చయ్య..దంపతులను కా ర్యాలయ సూపరిండెంట్ తుమ్మలపల్లి కృష్ణ.. సిబ్బంది పూలమాలలు వేసి శాలవా లతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు. కృష్ణ మాట్లాడు తూ..తోట బుచ్చయ్య ఉద్యోగ రమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చి రామ్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణ, జూనియర్ అసిస్టెం ట్లు జ్యోతి, వెంకన్న, ఆవుల నరసయ్య, కొవ్వూరి నాగేశ్వరరావు, పెదబాబు, ఇండ్ల ల క్ష్మయ్య, కుమార్, వీరన్న, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:



అవినీతిని నిర్మూలించి అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ బూడిదంపాడు స్టేషన్ ఇంచార్జ్, డీజీఎం అంకం పవన్ కుమార్ పిలుపునిచ్చారు. విజిలెన్స్ అవగా హన వారోత్సవాల్లో భాగంగా గురువారంబూడిదంపాడు గ్రామంలో అవినీతికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పవర్ గ్రిడ్ ఉద్యోగులు అవినీతి రహిత సమాజ నిర్మాణ ప్రాధాన్యతను వివరించా రు. ఖమ్మం పవర్ గ్రిడ్ ఉద్యోగులు, ఏఎం సీ సెక్యూ రిటీ గార్డులు, సహాయక సిబ్బంది వాకథాన్ కార్యక్రమంలో ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అవినీతిని అరికట్టాలని, నిజాయితీ, సమగ్రతను నిలబెట్టాలని, నిబద్ధతతో పని చేయాలని కోరారు. అవినీతికి వ్యతి రేకంగా పోరాడుతామని ప్రధాన సెంటర్లో సమిష్టిగా ప్రతిజ్ఞ నిర్వహించారు. వ్యక్తిగ తంగా, వృత్తిపరమైన జీవితాల్లో అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ వాకథాన్ సమగ్రత, సంస్కృతిని పెంపొందించడం తో పాటు అవినీతి నిరోధం అందరి బాధ్యత అనే లక్ష ్యంతోవిజయవంతంగా నిర్వహించారు .అవినీతిని నిర్మూలిం చి సమాజాన్ని నిలబెట్టాలని, సమృద్ధి కోసం అవినీతికి చెక్కు పెట్టాలని పెద్ద పెట్టిన నినాదాలు చేస్తూ తొలుత భారీ ర్యాలీ నిర్వహించారు. జాగ్రత్తగా ఉండి ప్రజల్లో ఈ మేరకు చైతన్యాన్ని నింపాలని, దేశ ప్రగతి కోసం అవినీ తిని తుడిచిపెట్టడం ఎంతో అవస రం అన్నారు. స్వర్ణయుగం కోసం అవినీతి ని అరికడదామని ముగింపు కార్యక్రమం లో డీజీఎం పవన్

# అరికాయలపాడులో నీట మునిగిన వరి పంట

ఏన్కూరు,అక్టోబర్ 30, ప్రభాత వార్త:

మొంథా తుపాన్ ప్రభావంతో విస్తృతంగా కురిసిన వర్షాల మూలంగా ఏన్కూరు మం డలంలో వరి పంటలు నీట మునిగిపోయాయి. వరి పొలాలు తుఫాన్ గాలుల నేప థ్యంలో నేలకొరిగాయి. పంట పొట్ట కొచ్చిన తరుణంలో తుఫాన్ ఎఫెక్ట్ వల్ల రైతులు విలవిల్లాడుతున్నారు. పంట నేలకొరవడం..నీట మునగడంతో ఆరుగాలం కష్టించిన కష్టానికి పెట్టుబడి సైతం ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మండల పరిధిలోని ఆరికాయలపా డు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు వరి పంటలను పరిశీలించారు. నీట మునిగిన వరి పంటను కాపాడుకునేందుకు రైతులకు ఆయన తగిన సూచనలు అందజేశారు. వర్షంతో నీట మునిగిన పంటలను సకాలంలో జాగ్రత్త లు తీసుకుంటే చాలావరకు నష్టం తగ్గించ వచ్చు అని ఆయన అన్నారు. ఈ మేరకు పలు సూచనలు.. సలహాలు రైతులకు వి వరించారు. తుఫాన్ తగ్గిన తర్వాత తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. పొలం మడులలో నీటి నిల్వ ఉండకుండా వచ్చిన వరదనీటిని పిల్ల కా లువలు ఏర్పాటు చేసి బయటకు పంపేలా చూడాలి..ఈదురు గాలులు వర్షం ప్రభా వముతో నేలవాలిన వరి కంకులు నీటిలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..వర్ష ము తగ్గిన తర్వాత పూర్తిగా నేలకు ఒరిగిన వరి కంకులను కట్టలుగా కట్టి నిలబెట్టడ ము ద్వారా ధాన్యం నష్టాన్ని తగ్గించవచ్చు. మొల క రాకుండా ఉండేందుకు ఐదు శా తం ఉప్పు ద్రావణాన్ని వరి కంకులు పై పిచికారి చెయ్యాలి..దీంతో నీటిలో తడిసిన గింజ రంగు మారదు..కోతకు సమయంలో ఉన్న పంట..తెగుళ్ల కట్టడికి లీటర్ నీటి లో ఒక గ్రాము కార్బముడిజం కలిపి పిచికారి చే యాలిని..బ్యాక్టీరియా..ఎండాకు మాగుడు తెగుళ్ల నివారణకు ఎకరానికీ 200 మి ల్లీలీటర్ల ప్రాపికొనజల్ చల్లాలిని కో తకు సిద్ధంగా ఉంటే



లీటర్ నీటిలో 5 శాతం ఉప్పు ద్రావణాన్ని కలిపి చల్లాలిని..రైతు లకు ఆయన వివరించారు. అన్నం పెట్టే రైతన్న మొంథా తుఫాన్ దెబ్బకు కన్నీరు పె ట్టాల్సిన దుస్థితి నెలకుందని..రైతులు పంట నష్టంపై తమ ఆవేదనను వ్యవసాయ అధి కారికి వివరించారు. నష్టపోయిన పంటలపై పరిశీలనలు నిర్వహించి అంచనా లు తీసుకుంటామని రైతులకు వ్యవసాయశాఖ అధికారి నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కమలాకర్, గ్రామ పాలనాధికారి మోలా సాహెబ్, రైతులు బట్టు హనుమంతురెడ్డి, లేళ్ల వెంకటేశ్వర్లు, దొంతబోయిన నాగరాజు, ఎర్రగాని రమేష్, లేళ్ల తిరుపతి స్వామి, లేళ్ల స్వామి, మోదుగు కాంతారా వు, రైతులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**వరి పొలాల్లో మురుగునీటిని రైతులు బయటకు పంపించాలి**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య**

*కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాత వార్త :*

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఖమ్మంసహాయ వ్యవసాయ సంచాల కులు కొంగర వెంకటేశ్వరరావు కామేపల్లి మండలంలో గురు వారం విస్తృతంగా పర్యటించా రు.ఈ సందర్భంగా అధిక వర్షా లకు పంటల పరిస్థితిని సమీ క్షి ంచారు.కామేపల్లి వాగు వద్ద మునిగిపోయిన వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుతం కామేపల్లి మండలంలో వరి పంట పొట్ట దశ నుంచి సుంకు దశ, పాలు పోసుకునే దశలో ఉన్నదని తెలిపారు.పొలం నుండి మురు గునీటిని త్వరగా బయటకు



తీసివేయాలని,పంట కోతలు ఉన్నట్లయితే పడిపోయిన పంటను జడలు కట్టడం ద్వారా నిటారుగా ఉంచి మొలకెత్తడాన్ని నివారించుట కు గాను 5 శాతం ఉప్పు ద్రావ ణాన్ని పిచికారి చేసుకోవాలని కోరారు.పంట కోసిన తర్వాత అధిక వర్షాలు వచ్చినట్లయితే నీటిని తీసేసి కోసిన పనలను ఆరబెట్టి 5 శాతం సాధారణ ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని తర్వాత అదును చూసి నూర్పిడి చేసుకోవాలని సూచించారు.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న రోజులలో పంట పొలాల్లో ముందుగా మందులను పిచికా రీ చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలనీ అన్నారు.ప్రస్తుతము వాతావరణ పరిస్థి తులలో అగ్గి తెగులు,మెడ విరుపు నివారణకు 1.5 మిల్లీలీటర్లు ఐసో ప్రోలేన్ లేదా 2.5 మీ.ల్లీ ట్రైసైక్లోజోల్ + మా మకో జబ్ పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి, కామేపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పి.వేదిత,కామేపల్లి ప్రాథమిక సహకార సంఘం సీఈవో గాదె నాగయ్య ,రైతులు అజ్మీర రాందాస్,కొర్ర రాములు,అజ్మీ రా శంకర్ తదితరులు పాల్గొ న్నారు.

# పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి :సిపిఎం

*కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

తుఫానుతో దెబ్బతిన్న పత్తి,మిర్చి,వరి తదితర పంటల రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని సిపి ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాది నేని రమేష్, బొంతు రాంబాబు డిమాం డ్ చేశారు.గురువారం కామేపల్లిలో దెబ్బ తిన్న పత్తి,వరి,మొక్కజొన్న పంటలను సిపి ఎం, రైసంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం జరిగిన నష్టాన్ని అంచ నా వేసి తగిన స్థాయిలో రైతులకు ఆర్థికం గా సాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు ఆదుకోకపోతే రైతు లు దివాలా తీసి ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వాలు జరిగిన నష్టా న్ని అంచనావేసి తక్షణమే నష్టపరిహారం అందించాలని కోరారు.ఈ పర్యటనలో సిపిఎం డివిజన్ కమిటీ నాయకులు చింతనిప్పు చలపతిరావు,బాదావత్ శ్రీనివాస్,రైతు సంఘం జిల్లా నాయకులు వరప్రసాద్,ప్రతాపనేని వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్,రుద్రాక్షల నరసింహచా రి,సత్యనారాయణ,ఉప్పతల వెంకన్న తది తరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలు, తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**పంట నష్టం పై సర్వే చేసి పరిహారం అందించాలి**

**తడిసిన పత్తి, మొక్కజొన్న,వరి ధాన్యం ను మద్దతు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి**

**అఖిలభారత రైతుకూలీ సంఘం**

*కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*




ఇటీవల కాలంలో అధికంగా వర్షాలు కురవడం,మొంథా తుఫాను వలన ఎడతెరపి లేని వర్షాలు కురిసి మండలం లో పత్తి,మొక్కజొన్న,మిర్చి,వరి పంటలకు నష్టం జరిగిందని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి,మద్దుల పల్లి,సాతానుగూడెం, గోవింద్రాల,కామే పల్లి తదితర గ్రామాలలో గురువారం పంట నష్టం పై సర్వేలను చేశారు.అనం తరం కామేపల్లి తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీ ్మనారాయణ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో విపరీతమైన వర్షాలు కురవడం వలన అనేక పంటలు ధ్వంసం అయ్యాయన్నారు.పత్తి, మొక్కజొన్న, తడిసి మొక్కలు వస్తున్నాయన్నారు.తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి చేలు కనీసం చేయి పెట్టడానికి వీలు లేకుండా తడిసి మొక్క లు వచ్చి నల్లబారుతుందన్నారు.కాయలు తడిసి మురిగిపోతున్నాయన్నారు.మొక్క జొన్న, మిరప తోటలు,వరి పంట తీవ్రంగా దెబ్బతిన్న అన్నారు.మిరప తోటలు అధిక వర్షాల వలన నీరు నిలిచి నీరుచిచ్చుపడి, ఊటబెట్టి మిరప చెట్లు చచ్చిపోతున్నాయ న్నారు.గాలివానకు అనేక గ్రామాలలో పంట నేలమట్టం అయిందన్నారు. ప్రభు త్వం, ప్రభుత్వ యంత్రాంగం,అధికారు లు,వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ అధికారులు అప్రమత్తమై వెంటనే పంట నష్ట సర్వే నిర్వహించాలన్నారు.నష్టపోయి న రైతాంగానికి పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.తడిసిన పత్తి, మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ప్రభుత్వ మే మద్దతు ధరలకు కొనుగోలు చేయాల న్నారు.మధ్య దళారీ దోపిడీని అరికట్టాల న్నారు.అన్ని మండలాలలో సీసీఐ కేంద్రా లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్ర మంలో అఖిలభారత రైతుకూలీ సంఘం (ఎఐకెఎంఎస్) కామేపల్లి మండల కార్య దర్శి ఆంగోత్ లాలు,మండల నాయకులు సిరిపురపు సూర్యం,ఆముదాల వెంకటే శ్వర్లు,కోలా దర్గయ్య,చిల్లా కోటేశ్వరావు, చిల్లా లక్ష ్మయ్య, షేక్ పాషా, రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

## డి ఈ కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన శెట్టి

*ఖమ్మం అర్బన్ అట్టర్ 30 (ప్రభాతవార్త )*

ఆర్ డబ్ల్యూ ఎస్ లో డి ఈ గా ఉన్నతమైన బాధ్యతలను నిర్వహిం చి గురువారం పదవి విరమణ పొందుతున్న తెడ్డు అర్జున్ రావుని కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు శాలవతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఏ ఈ లు టి.శ్రీనివాస్,వి.రాకేష్,డి చైతన్య తదితరులు పాల్గొన్నారు. శెట్టి మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలలో అలుపు లేకుండ నిర్వహించిన అర్జునరావు నేటి నుండి ప్రశాంతమైన జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరారు.



## నిమ్మవాగులో కొట్టుకొనిపోయిన డీసీఎం వ్యాన్ ఆచూకీ లభ్యం...



*.కొణిజర్ల అక్టోబర్ 30 ప్రభాత వార్త:*

గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిన కారణంగా బుధవారం నాడు కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామ శివారులో గల నిమ్మ వాగులో అశ్వారావుపేట కు చెందిన డీసీఎం వ్యాన్ తో సహా డ్రైవర్ కూడా గల్లంతైన విషయం తెలిసిందే.పోలీస్ ఉన్నతాకారుల ఆదేశాలతో హుటా హుటిన రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గురువారం ఉదయం నుండి కొట్టుకొని పోయిన డిసిఎం వ్యాన్ కోసం గాలింపు చర్యలు చేపట్టి మధ్యాహ్నం సమయానికి ఆచూకీ కనుగొనగా వెలికి తీసేందుకు పోలీస్, రెవిన్యూ యంత్రాంగాలు భారీ క్రేన్లు, జేసీబీల సహాయంతో రాత్రి 7 గంటలకు సమయం వరకూ ఎన్డీఆర్ఎఫ్ బృందాలు విశ్వ ప్రయత్నం చేసినా కూడా వరద ఉదృతి కారణంగా విఫలమైంది.చీకటి పడడంతో నిలిపివేశారు.కాగా నేడు ఉదయం వెలికితీసేలా చెర్యలు చేపడతామని స్థానిక కొణిజర్ల తహసీల్దార్ నారపోగు అరుణ, ఎస్సై జి సూరజ్ లు తెలిపారు. కొట్టుకొని పోయిన మురళి కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించడంతో చూపరులను కంటతడి పెట్టించింది.సహాయక చర్యలు చూసేందుకు ప్రజలు తండోప తండాలుగా చేరి వచ్చారు.

## కృంగిన పాత లింగాల పెద్ద చెరువు కట్టను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



*కామేపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పాత లింగాల పెద్ద చెరువు ను ఖమ్మం అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ గురువా రం పరిశీలించారు.భారీ వర్షాలు,తుఫాన్ ప్రభావంతో చెరువు కట్ట మధ్యలో అలుగు ప్రాంతంలో కృంగిపోవటంతో వారు పరిశీ లించారు.చెరువు కట్ట తెగిపోకుండా ఇరిగేషన్ అధికారులు, ఉద్యోగులకు పలు సలహాలు,సూచనలు చేశారు. దీంతో 10 మీటర్ల పొడవునా గండి కొట్టి వరద నీటి ప్రవాహాన్ని బయటికి పంపించారు.దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.రైతులు,గ్రామస్తు లు ఊపిరి పీల్చుకున్నారు.తాసిల్దార్ సిహె చ్ సుధాకర్,ఎంపీడీవో జి.రవీందర్, సీఐ సాగర్,ఎస్సై పి.శ్రీకాంత్, ఆర్ఐలు విజ యభాస్కర్, విజయారెడ్డి,ఐబి డిఈ లు, ఏఈలు, సిబ్బంది,పంచాయతీ కార్యదర్శు లు,జిపిఒ లు, పోలీస్ సిబ్బంది ఎప్పటిక ప్పుడు పరిస్థితిని పర్యవేక్షి స్తూ చెరువు కట్ట



దెబ్బ తినకుండా ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా అన్ని చర్యలు చేపడుతున్నారు.కాగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, లింగాల మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి చెరువు కట్ట వద్ద ఉండి చెరువు కట్ట తేగకుండా తగు చర్యలు తీసుకుంటు న్నారు.రైతులు, గ్రామస్తులను వారు అప్రమత్తం చేశారు. చెరువు అలుగు వద్దకు ఎవరు రావద్దని, చేపల వేటకు మత్స్య కార్మికులు వెళ్ళవద్దని ఈ సందర్భంగా వారు కోరారు.

# తుఫాన్ కు దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

## సిపియం, రైతు సంఘం నేతలు డిమాండ్

*నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవా*

తుఫాను తాకిడితో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే తగిన నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని నేలకొండపల్లి సిపియం కార్యదర్శి కే.వి రామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తుఫాన్ ప్రభావంతో మండలంలోని అనేక గ్రామాలలో దెబ్బతిన్న వరి, పత్తి, మిర్చి ఇతర పంటలను సిపియం పార్టీ మండల కమిటీ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా కే.వి రామిరెడ్డి మాట్లాడుతూ రైతన్నలు ఆరుగాలం అనేక వ్యయ ప్రయాసలు కోర్చి సాగు చేస్తున్న పంటలు చేతికందే సమయంలో తుఫాన్ ప్రభావంతో నీటిపాలై కావడంతో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక పర్యాయాలు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో పంటలు తీవ్రంగా దెబ్బ తినడంతో పాటు మిగిలిన పంటలు సైతం చేతికందే సమయంలో నీటి పాలు కావడంతో రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి పంటలకు ఎకరాకి రూ.25 వేలు, ప్రత్తి పంటకు!!ఎకరానికి రూ.40 వేలు, మిర్చి పంటకు ఎకరానికి రూ.60 వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోతకు గురైన రోడ్లు, కాలవ కట్టలు, చెరువు కట్టలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని, అన్ని గ్రామాలలో మురికి కాలువలు తీయించి పారిశుద్ధం పనులు చేపట్టాలని కోరారు. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంటనష్టం అంచనా నివేదికలను తయారు చేయాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తగిన మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, నాయకులు రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మార్తి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, శ్రీనివాసరావు, సామాల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నేల వాలిన వరిచేలు, ఆందోళనలో రైతులు, పత్తి పంటకు తీవ్ర నష్టం.

## ఫసల్ బీమా యోజనా పథకం అమలు చేయాలి

### పంట పొలాలను పరిశీలించిన బిజెపి బృందం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 30(ప్రభాత వార్త)*

పంట చేతికి వచ్చే సమయంలో మొంథా తుఫాన్ ప్రభావంతో తుఫాను దాటికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలను బిజెపి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ,మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో వందలాది ఎకరాలు వరి పంట పాలు పోసే దశలో రాగానే తుఫాన్ ప్రభావంతో వరి పంటలు నేల వాలినాయని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పసల్ బీమా యోజన పథకం!!అమలు చేయకపోవడం చాలా విచారకరమని,అదే పసల్ బీమా యోజన పథకం అమలు చేస్తే ప్రతి రైతుకు ఎకరాకు 30 నుండి 40 వేల రూపాయి!!!లఅసలు భీమా యోజన పథకం వర్తించదని!!!కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పసల్ బీమా యోజన పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. అనేక ఎకరాల్లో వరి నేల వాలగా, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటి వరకు ఆశించినంత దిగుబడి రాకపోగా కొద్దోగొప్పో చేతికి అంగుతుందని అనుకునే సమయంలో తుఫాను దాటికి పత్తి చేలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ప్రతి ఎకరాకు నష్టం పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బిజెపి బృందం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్,నల్లగట్టు రాములు, కొమ్ము వెంకన్న, ఊడుగుల వీరయ్య, నల్లగట్టు నవీన్, నల్లగట్టు వేణు, వెంకటయ్య, దుర్గయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

## ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం అందించాలి..

### వర్షానికి నీట మునిగిన పంటలను పరిశీలించిన తెలంగాణ రైతు సంఘం నాయకులు

*కూసుమంచి, అక్టోబర్ 30 (ప్రభుత్వార్త) :*

మొంథా తుఫాన్ ధాటికి నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. రైతులను వెంటనే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మల్లేపల్లి, పాలేరు, నర్సింహులగూడెం, తదితర గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను తెలంగాణ రైతు సంఘం నాయకులు పంటలను పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం శ్రమించి పండించిన పంట నేడో రేపో కోతకు వచ్చిన వరి పంట తుఫాన్ కారణంగా ఒక్క



రోజులోనే సుమారు 2000 ఎకరాల్లో వరి పంట నీటిపాలైందని, సుమారు 500 ఎకరాల్లో వరి పంట అడుగు లోతు నీళ్లలోనే ఉన్నదని, నీళ్లలో ఉన్న వరి పంట మొత్తం మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలో రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన వరి పంటకు ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, తుఫాన్ కారణంగా తీవ్రమైన గాలులకు, భారీ వర్షాలకు పంట మొత్తం నేలకొరిగిందని ఈ పరిస్థితులలో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్న రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్, పందిరి వీరారెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేదాంతపురం వనదుర్గాంబిక దేవస్థానంలో నవంబర్ 2న కార్తీక వన సమారాధన

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అతి పురాతన శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవస్థానంలో నవంబర్ 2న కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటి సభ్యులు పేర్కొన్నారు. 11వ వార్షిక ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఉదయం 10గంటల నుండి కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కావున చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. కాగా అయ్యప్ప, భవానీ దీక్ష దారులకు ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గుడికి చేరుకునే వారు వేదాంతపురం గ్రామం నుండి, ఊట్లపల్లి సమీప తిమ్మాపురం గ్రామం మీదుగా రహదారి సౌకర్యం ఉందని పేర్కొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై సురేష్

*నరసింహుల పేట అక్టోబర్ 30 ప్రభాతవార్త*

తుఫాన్ ప్రభావంతో మండలంలోని అన్ని చెరువులు కుంటలు ఆఖేరువాక ప్రాంతం నిండా నీటితో మునిగి ఉండడంతో ప్రజలు ఎవరు కూడా బయటికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సురేష్ అన్నారు గురువారం మండలంలోని కౌసల్యదేవపల్లి ఆకేరు పై నుండి వస్తున్న వరద ప్రభావాన్ని పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరం ఉంటే తప్ప బయటకి వెళ్లకూడదని ప్రజలకు సూచించారు.

# మహిళ సాధికారత సదస్సు జయప్రదం చేయాలి

## జెఎసి చైర్మన్ చుంచు రామకృష్ణ పిలుపు

*దమ్మపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త:*

నవంబరు 2న అశ్వారావుపేట లో జరిగే మహిళల సాధికారిత అభివృద్ధి సదస్సు కు ఆదివాసీ నాయకపోడు మహిళలు అందరు హాజరై జయప్రదం చేయాలని ఆదివాసీ 9 తెగలజేఏసీ చైర్మెన్ చుంచు రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని మందలపల్లిలో జరిగిన జిల్లా నాయకపోడు సేవా సంఘం సమావేశానికి హాజరైన ఆయన



మాట్లాడుతూ దమ్మపేట మండల కేంద్రంలో నవంబర్ 2న జరిగే నాయకపోడు యువగర్జన కార్యక్రమానికి 9 తెగల జేఏసీకి స్థానికంగా ఉన్నటు వంటి మాతృసంఘమైన నాయకపోడు మండల, జిల్లా సంఘాలకి ఏవిధమైన సంబంధం లేదని అన్నారు. కొందరు స్వార్థపరులు స్వప్రయోజనాల కోసం వేరే గిరిజన సంఘమైన తుడుం దెబ్బలో పనిచేస్తూ 'నాయకపోడు యువగర్జన 'పేరుతో లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, నాయకపోడు దేవతల ఊరేగింపు పేరుతో నాయకపోడు జాతిని మోసగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కావున నాయకపోడు కుల పెద్దలు, మేధావులు, విద్యావంతులు ఈ విషయాన్ని గుర్తించి తగిన గుణ పాఠం చెప్పాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, సోమిని శివశంకర ప్రసాదు, తాళ్ళ దుర్గయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బోగి వీరస్వామి, రావుల శ్రీనివాసరావు, దమ్మపేట అశ్వారావుపేట మండల అధ్యక్షులు రావుల రామకృష్ణ, నారం సీతారాం సింగ్, సంఘ బాధ్యులు పాశం ప్రసాదు, పాశం వెంకటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వరరావు, కాసిని శ్రీనివాసరావు, గుల్లా రాంబాబు, మొగిలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించాలి

## సీనియర్ పశువైద్యాధికారి నీలకాంత్

*కూసుమంచి, అక్టోబర్ 30 (ప్రభాతవార్త) :*

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలని మండల పశువైద్యాధికారి నీలకాంత్ సూచించారు. గురువారం మండలంలోని ఈశ్వరమాధారం గ్రామంలో వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ వైద్యాధికారి నీలకాంత్ సమక్షంలో 64 మంది పాడి రైతుల పశువులకు టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ..గ్రామంలోని రైతులంతా తమ పశువులకు ప్రభుత్వం అందించే ఉచిత టీకాలను వేయించాలన్నారు. సీజనల్ గా వచ్చే గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. పశుసంపదను కంటికి రెప్పలా కాపాడుకుంటేనే వాటినుంచి ఆశించిన ఫలితాలు వస్తాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాపశువైద్య, పశుసవర్ధకశాఖ అధికారి బీ శ్రీనివాసరావు పర్యవేక్షి ంచారు. గ్రామంలో నిర్వహించిన ఈ టీకాల కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి, వైద్యాధికారి ఆర్.నీలకాంత్ (కూసుమంచి పశువైద్యశాల), కే స్వరూప (జక్కేపల్లి జేవీవో), పి.శ్రీనివాసరావు (పాలేరు ఎల్ఎస్ఏ), మహ్మద్ హమీద్ పాషా (ఈశ్వరమాధారం ఎల్ఎస్ఏ), ఏ. స్వరూప (కూసుమంచి ఓఎస్), సీహెచ్. మాధవ్ (సీఓఎస్) పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రులు పీ. గోపి (పెరికసింగారం జీఎంసీ), బీ. భాస్కర్ రెడ్డి (మల్లాయిగూడెం జీఎంసీ) కే.లక్ష్మా రెడ్డి(నాయకన్ గూడెం జీఎంసీ) పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో ఘనంగా జరిగిన మహాపడి పూజ...

**- ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఐడీసీ చైర్మన్ ముువ్వ, దంపతులు..**

**సత్తుపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ పార్క్ ఎదురుగా ఉన్న హరిహరాత్మజ అయ్యప్ప స్వామి ఆలయం నందు గురువారం నిర్వహించిన దశమ వార్షికోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండగ జరిగింది. సత్తుపల్లి తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు, భవానీలు, వేలాదిగా తరలివచ్చిన స్వాములు ప్రజల మధ్య రాష్ట్ర ఐడీసీ చైర్మన్ ముువ్వా విజయబాబు స్వామి దంపతుల చే కేరళ నుంచి వచ్చిన బ్రహ్మశ్రీ మధుసూదన్ నంబూద్రి చే మహా పడిపూజ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాసత్తుపల్లి ,అశ్వరావుపేట, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ , జారే ఆదినారాయణ,లు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాల లో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమం రాత్రి 7 గంటల నుంచి ప్రారంభమై 10 గంటల వరకు అయ్యప్ప స్వాములు ప్రత్యేక పాటల భజనలతో, కేరళ నుంచి వచ్చిన ప్రత్యేక వాయిద్య కళాకారులు మోగించిన వాయిద్యం పలువుర్ని ఆకట్టుకుంది. ఆలయ ప్రధాన అర్చకులు వెంకట్ సురేష్ ఆచార్యులు, గురుస్వామిద్రోణంరాజుమల్లికార్జున చర్మ స్వామి, ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దోసపాటి రామలింగేశ్వర రావు,



బొంతు శ్రీనివాసరావు, కోశాధికారి గుండు ఉమామహేశ్వరరావు, మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ , కమిటీ బాధ్యులు రావి నాగేశ్వరరావు, క్రాంతి శ్రీనివాసరావు తదితరుల ఆధ్వర్యంలో స్వాములకు భవానీలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తుఫాన్ కారణంగా స్వాములకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమీపంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహా పడిపూజ కార్యక్రమానికి సత్తుపల్లి ప్రాంత ,చుట్టుపక్కల,స్వాములతో పాటు వైట్ స్వాములు కు దాదాపు పదివేల మంది ఈ మహా అన్న ప్రసాదానికి హాజరై స్వీకరించినట్లు ఆలయ కమిటీ తెలిపింది.



# మణుగూరు ఓసీ విస్తరణ భూసేకరణ కోసం..

**.... పెసా గ్రామ సభ మళ్లీ నిర్వహించాలి**

**-జిల్లా కలెక్టర్‌ను అదేశించిన జాతీయ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్**

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబర్30 :**

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో మణుగూరు ఓపెన్‌కాస్టు విస్తరణ కోసం నిర్వహించిన పెసా గ్రామ సభలు చట్ట వ్యతిరేకంగా జరిగాయని జాతీయ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్‌ను ఓ వ్యక్తి ఆశ్రయించిన నేపధ్యంలో పెసా గ్రామ సభలు మళ్లీ నిర్వహించాలంటూ కమిషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఓపెన్ కాస్టు విస్తరణ కోసం 813 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. ఇందుకు గాను మణుగూరు, తిర్లాపురం, రామానుజవరం రెవిన్యూ గ్రామాల పరిధిలో పెసా గ్రామ సభలు నిర్వహించి నివేదిక సమర్పించిన నేపధ్యంలో సింగరేణి కాలరీస్ కంపెనీ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కూడ పూర్తి చేసి ఇటీవల మణుగూరు గ్రామానికి సంబంధించి 73 ఎకరాల భూసేకరణకు సంబంధించి 68 మంది భూ నిర్వాసితులను గుర్తించినట్లుగా భూసేకరణ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. మణుగూరు ఓసీ విస్తరణ కోసం పెసా గ్రామ సభలు నిర్వహించి గిరిజన నిర్వాసితుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సిన భూ సేకరణ విభాగం అధికారులు తమ అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా గిరిజనేతరుల అభిప్రాయాలను ప్రామాణికంగా తీసుకుని చట్ట విరుద్దంగా గ్రామ సభలు నిర్వహించారని ఆదివాసీ సింగరేణి భూ నిర్వసితుల సంఘం అధ్యక్షులు కోడి నాగరాజు జాతీయ ట్రైబ్స్ కమిషన్ గౌరవ సభ్యుడు చాటోత్ హుస్సేన్‌ను అశ్రయించారు. పిర్యాదు స్వీకరించిన కమిషన్ 1 జూలై 2025న సంబంధిత గ్రామ సభల నివేదిక నిర్ధారణ చేస్తూ 30 రోజుల్లో కమిషన్‌కు వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెంకు నోటీసు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ నుంచి ఎటువంటి వివరణ లభించక పోవడంతో ఆథార్టీ అడినల్ కలెక్టర్ రెవెన్యూ ద్వారా 26 సెప్టెంబర్ 2025న హాజరు కావాలని కోరుతూ సిట్టింగ్ విచారణ నిమిత్తం 15 సెప్టెంబర్ 2025న మరో నోటీస్ జారీ చేశారు. పిటిషనర్ మాత్రమే హాజరై అడిషనల్ కలెక్టర్ రెవెన్యూకూ పెసా గ్రామ సభల్లో భూసేకరణ విభాగం అధికారులు చట్ట వ్యతిరేకంగా తయారు చేసిన నివేదికకు సంబంధించి పలు కీలక అంశాలను కమిషన్‌కు వివరించారు. 6మార్చి 2025, 11మార్చి 2025, 30 మే2025 తేదీలలో నిర్వహించి పెసా గ్రామ సభల్లో గిరిజన గ్రామల ప్రజల అభిప్రాయాలకు, అనుమతులకు , డిమాండ్లకు విలువ లేకుండా తప్పుడు హాజరు పట్టిక ద్వారా ఏజెన్సీ ప్రాంత సమత జడ్జిమెంట్, పెసా యాక్టు 1996, పెసా రూల్స్ 2011లతో పాటు భూసేకరణ, ఆర్అండ్ఆర్ 2013ను ఏ మాత్రం పరిగణంలోకి తీసుకోకుండా గ్రామ సభల్లో గిరిజనేతర నిర్వాసితులు, గ్రామస్తుల అభి ప్రాయాలతో తప్పుడు నివేదికను పంచాయుతీ కార్యదిర్శతో పాటు భూసేకరణ విభాగం అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందజేశారని అందుకు సంబంధించిన ఆధారాలను కమిషన్ ఏర్పాటు చేసిన అడిషనల్ కలెక్టర్ రెవెన్యూకు పిటిషనర్ కోడి నాగరాజు తమ వద్ద ఉన్న అధారాలు అందజేశారు. భూ నిర్వాసితులుగా మారిన గిరిజన కుటుంభాలకు సంబంధిత ప్రాజెక్టులో ఉద్యోగ కల్పన చేయాలన్నా ఆర్అండ్ఆర్ యాక్టు 2013, పెసా యాక్టు 96ను భూ సేకరణ అధికారులు ఉల్లంగించినందున గ్రామ సభకు సంబంధించిన ఫోటోలను రిట్ ఫిటిషన్ 22757/2025 ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఇప్పటికే ఆశ్రయించి ఉన్నామని కమిషన్‌కు అందజేశారు. ఈ నేపధ్యంలో భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌ను హైపవర్ కమిటీ ద్వారా కానీ, స్వయంగా కలెక్టర్‌గాని పెసా గ్రామ సభ నిర్వహించాలని కమిషన్ ఆదేశించింది.

# మత్తు వ్యసనం జీవితం అంధకారం

**టేకులపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు క్రాస్ రోడ్ సెంటర్ నందు పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్ లకు ప్రజలకు డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కల్పించారు. టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ,ఎస్సై ఆలకుంట రాజేందర్ గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా బోడు క్రాస్ రోడ్ నందు గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజలకు,ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. మాదక ద్రవ్యాలను సేవిస్తే శారీరకంగా, మానసికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాల ద్వారా పడే శిక్షలను వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు గానీ, వ్యక్తుల సమాచారం గానీ




తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ, 100 నంబర్‌కు డయల్ చేసి తెలుపాలన్నారు. జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్న పోలీస్ శాఖకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద ప్రభావితుల గోడు వినండి

**- తుఫాన్‌తో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోండి**

**- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం అక్టోబర్ 30, ప్రభాతవార్త :**



మున్నేరు తీరాన నివసించే పేద ప్రజల గుడిసెలు వరద నీటిలో మునుగుతుంటే, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా, అధికార పార్టీ మంత్రులు మాత్రం తమ పార్టీ కార్యాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములను ఆగమేఘాలమీద కేటాయించుకోవడం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. గురువారం ఖమ్మం నగరంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మీ పార్టీ కార్యాలయాలకు ఇండ్ల స్థలాలు కాదు... ముందుగా మున్నేరు నిర్వాసితులకు స్థలాలు ఇవ్వండి“ అంటూ ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.మున్నేరు వరదలతో ప్రజలు ప్రతి ఏటా తమ ఆస్తులను కోల్పోతున్నా, ప్రభుత్వాలు వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మంత్రులు తమ పార్టీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములు తీసుకుంటున్నారని, కానీ ఈ నిర్వాసిత ప్రజలకు ఒక్క ఇల్లు స్థలం కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ నిరక్ష్యాన్లికి పరాకాష్ట అని ఆయన తీవ్రంగా విమర్శించారు.మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పేరుతో రూ. 150 కోట్ల ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, అది నేటికీ పూర్తి కాలేదని బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 650 కోట్ల నుండి రూ. 1200 కోట్లకు పెంచడాన్ని ఆయన ప్రశ్నించారు. కేవలం వ్యయాన్ని పెంచుకోవడమే తప్ప, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన విమర్శించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం పేదలను వారి స్థలాల నుండి తరిమివేసి, నేటివరకు వారికి పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకపోవడం ప్రభుత్వ దుర్వ్యవస్థకు నిదర్శనమని కోటేశ్వరరావు పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే వరదలతో ఆస్తులు కోల్పోయిన ప్రజలకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించి, పంట రుణాలను మాఫీ చేయాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో బిజెపి నాయకులు అల్లిక అంజయ్య, దారా మల్లేశ్వరి, వీరవెల్లి రాజేష్, జ్వాల నరసింహారావు, కొణతం లక్ష్మినారాయణ, ఆర్ వి ఎస్ యాదవ్, రుద్ర గాని మాధవ్, రీగన్ ప్రతాప్, దాసు, వల్లెపు రాము,వేముల వెంకటేష్ , శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.

